సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

మంగళవారం • 13 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 225 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

వేలిముద్ర పడలే...



గత రెండు నెలలుగా బయోమెట్రిక్ మిషన్లు పనిచేయకపోవడంతో పెన్షన్లు రాకపోవడంలేదని మూడవ నెల కూడా రాదేమోనని సోమవారం కలెక్టరును కలిసేందుకు వచ్చిన చూచుకొండ గ్రామం, మునగపాక మండలానికి చెందిన 40 మంది వృద్ధ మహిళలు. ఫొటోగ్రాఫర్, న్యూస్‌లీడర్

మూతల మద్యంపై చీప్ నాయకులు

'లీడర్' ఇలా రాయకూడదట!



(ప్రత్యేక ప్రతినిధి)

ఎక్సైజు శాఖలో జరుగుతున్న అవినీతిపై 'లీడర్' రాసిన వరుస కథనాలు అవాస్తవాలని, నిరాధారమైనవని ఆంధ్ర ప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సెలవిచ్చారు. అధ్యక్షుడు బి.రామ్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. కామేశ్వరరావు విడుదల చేసిన ఒక ప్రకటనలో అవినీతి అధికారుల పట్ల వకాల్తా తీసుకున్నారు. ఏ అధికారుల మీద 'లీడర్' వార్త రాసిందో వాళ్లెవరూ ఇంతవరకూ నోరెత్తలేదు. ఈ అవినీతి అధికారుల మీద చర్య తీసుకోవాల్సిన ఉన్నతాధికారులూ నోరెత్తలేదు. మరి ఈ అవినీతి గురించి ఈ ఎక్సైజు ఎగ్జిక్యూటివ్ అధికారులకు ఎలా తెలిసిందో అర్థం కావడం లేదు. కేవలం అధికారుల సంక్షేమం కోసం ఏర్పడిన ఈ అసోసియేషన్ తమ పరిధిలు దాటి అవినీతి అధికారులకు కొమ్ముకాస్తోందన్నది స్పష్టంగా తెలుస్తోంది - లేదా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు అసోసియేషన్ దృష్టిలో పెట్టే లావాదేవీలు నిర్వహిస్తున్నట్టు అర్థం చేసుకోవలసి వస్తోంది. 'మూతల సిఐ మరో మోత' అని అంటే అప్పటికే అవినీతి ఆరోపణలపై సదరు సిఐ జయరామిరెడ్డి ఉద్యోగం నుంచి సస్పెండ్ అయ్యాడు. జయరామిరెడ్డిని 'లీడర్' పత్రిక సస్పెండ్ చేయలేదు. సాక్షాత్తూ ఎక్సైజు కమిషనర్ ఆదేశాల మీదనే సస్పెన్షన్ జరిగింది. మరి తమ శాఖ ఉన్నతాధికారి చర్యనే తప్పు పడుతుందా? మరి ఈ సంఘం తమ ఎక్సైజు కమిషనర్ చర్యపై ఇంతవరకు ఎటువంటి ప్రకటనా చేయలేదే! ఈ ఎక్సైజు అధికారులు చేస్తున్న భాగోతాల దర్యాప్తు ఏమి జరుగుతుందో రాత పూర్వకంగా గానీ, మరే విధంగానైనా గాని సమాచారం కోరకుండా 'లీడర్' కథనం ప్రచురించిందని వాపోయారు. 60 వేల నకిలీ మూతల్ని పట్టుకున్నట్టు ఆ మూతలు ఎవరు రప్పించారు? సిఐల అండ లేకుండానే వచ్చాయా? ఇత్యధి విషయాల జోలికి వీళ్లిద్దరూ పోలేదు. మొత్తం జిల్లా ఎక్సైజు అధికారులందరూ తమ కనుసన్నలలోనే పనిచేస్తున్నట్టుగా ఈ ప్రకటన చేశారు. అంతేకాదు డైరెక్టర్ ఆదేశాల మేరకు మూడు వేల ఎకరాలలో గంజాయి సాగును ధ్వంసం చేశారని కూడా చెప్పారు. అంటే డైరెక్టరు ఆదేశాలు చేయకముందు గంజాయి సాగును ధ్వంసం చేయకుండా ఏమి చేశారో? 'లీడర్' వార్తలు ఈ అధికారుల మానసిక క్షోభకు గురిచేశాయట. మరి కల్తీ మద్యం తాగించి, చౌకబారు మందు తాగించి ఎన్ని కుటుంబాలను క్షోభకు గురిచేస్తున్నారో సంఘం పెద్దలు ఎప్పుడైనా ఆలోచించారా? పేద జనం తరపున ఎప్పుడైనా

మిగతా 2లో ▶

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ రచ్చరచ్చ

బడ్జెట్ ప్రతులను చింపేసి గవర్నర్‌పైకి విసిరిన సభ్యులు



హైదరాబాద్ : బడ్జెట్ సమావేశాల తొలి రోజే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో రచ్చకు దిగింది. టీఆర్ఎస్ సర్కారు వైఫల్యాలపై నినాదాలు చేస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసింది. పెద్ద సంఖ్యలో లోపలికి వచ్చిన మార్షల్.. కాంగ్రెస్ సభ్యులను అడ్డుకున్నారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. నినాదాల నడుమ గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. సోమవారం ఉదయం 10 గంటలకు జాతీయ గీతాలాపనతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశి గవర్నర్ నరసింహన్ ప్రసంగాన్ని చదవడం

మిగతా 2లో ▶

ఉభయ సభల్లో గందరగోళం..


న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హోదా నినాదంతో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లిపోయాయి. సోమవారం ఉదయం సభా సమావేశాలు ప్రారంభమైన కాసేపటికే విపక్షాలు

మిగతా 2లో ▶



నమ్మకం ఉంటే రాజీనామాలు ఎందుకు?

- వైఎస్ జగన్ కు చంద్రబాబు సూటి ప్రశ్న
- వైకాపా బండారం బయట పెట్టండి
- ఎంపీలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



అమరావతి : కేంద్రంలో భాజపాకు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ అవిశ్వాసం ఎందుకు పెడుతున్నారో వైకాపా అధినేత జగన్ చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు డిమాండ్ చేశారు. వైకాపా బండారం బయట పెట్టాలని, ప్రజల్లో వాళ్ళ ముసుగు తొలగించాలని

మిగతా 3లో ▶


ప్రముఖ సినీ నటుడు వంకాయల ఇక లేరు

- చిత్రాల్లో అద్భుతమైన నటన
- విశాఖలో కళారంగం అభివృద్ధికి కృషి
- ఆయన మృతికి పలువురు ప్రముఖులు, కళాకారులు సంతాపం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరానికి చెందిన ప్రముఖ రంగస్థల, సినీ నటులు వంకాయల సత్యనారాయణ మూర్తి (78)సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాస పీల్చుకునేందుకు ఇబ్బంది పడడంతో ఉదయం ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం ఏడు గంటలు సమయంలో ఆయన కన్నుమూశారు. దీంతో సర్క్యూట్ హౌస్ సమీపంలోని టీచర్స్ అపార్ట్‌మెంట్‌కు ఆయన పార్థవదేహాన్ని తరలించారు. ఆయన మృతితో కళాకారులు, పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయనను కడసారిగా చూసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేశారు. వంకాయల సత్యనారాయణకు భార్య, ఇద్దరు

మిగతా 2లో ▶



ఏవీటెక్‌కు 'పోలీస్' సపోర్టు

- నెలలు కావస్తున్నా.. బాధితులకు న్యాయం జరగలేదు
- కేసు విషయంలో తాత్సారం
- సంస్థ మోసాలు అన్నీ.. ఇన్నీ కావు
- తప్పించుకుతిరుగుతున్న నిందితులు
- అనిల్‌వర్మ భార్య పేరిట ఆస్తులు ?
- న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు బాధితులు వినతి

వార్త 3లో



సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | మంగళవారం 13-3-2018

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388

5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-7/4

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో
గోవా యాత్ర
మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 24/3

FLAT FOR SALE
2nd Floor 910 Sft
Reasonable Price
D.No. 53-20-17/3
Maddilapalem Area
Visakhapatnam.
99129 06088
11441 9/3-16/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలీ చేయబడును

97041 91234
11076 2/3-17/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018
ఆదివారం
వేదిక :
కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-22/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

FINANCE
Finance without Security Loans upto 2crors for industries Service units, Business, Subsidy, c.g.t.m.s.e Scheme samacharam available.
94904 71441
11088 7/3 - 14/3

SITE FOR SALE
అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, కొండపల్లి వారి వీధిలో గల 807 చ.గ. ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు.
9393122707, 9247437007
11444 11/3-18/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 11/4

కడియం వారి గోదావరి ఫ్లవర్ డెకరేటర్స్
ఇప్పుడు విశాఖలో ప్రారంభం.
వివాహాది శుభకార్యాలకు
ఫ్లవర్ డెకరేషన్స్ తక్కువ రేట్లకే చేయబడును.
సాయిబాబా గుడి దగ్గర
ప్రశాంతి నగర్
గోపాలపట్నం, వైజాగ్.
96523 63237
90102 21228
11082 09/03-16/03




OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 10/4

TO-LET
కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా Medall ప్రక్కన 8500 Sft 4 ఫ్లోర్లు మొత్తంగాను, విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును.
Hospitals, Banks, Offices, Lodges & Any Others
98485 62223
92995 55565
11439 8/3 - 15/3

BUSINESS OFFER
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to 20 %. ప్రతి నెల సంపాదించుకునే అవకాశం.
మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

సమ్మర్ స్పెషల్ యాత్రలు
20-8-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు : రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు . టిక్కెట్టు : రూ.23,500
01-6-18 : 1st Batch
18-6-18 : 2nd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ.
టిక్కెట్టు : రూ.18,500
మా తదుపరి యాత్రలు
అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగాల యాత్ర
సింగపూర్, మలేషియా యాత్ర
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి



కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
ఆఫీస్ స్టాఫ్ కావలెను
11081 7/3 - 14/3

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉబ్బసం, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్తమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 11/4

FOR SALE
Jupiter Brand (ISO-900-2008) Valves. For Water Works, Oil Steam Pulp & Chemical (500mm - 2000mm).
98313 65992
Lakshmana Rao
11087 7/3 - 14/3

BUSINESS OFFER
New Launching Company కొరకు MLM లీడర్లు/మార్కెటింగ్ వారికి ఆహ్వానం. కేవలం రూ.750/- లతో ప్రతిరోజు రూ.2000/- వరకు సంపాదించుకునే అవకాశం.
99120 55087
95050 83297
11083 7/3 - 14/3

బెస్ట్ ప్రైస్ ప్రింటర్స్
- 1000 విజిటింగ్ కార్డ్స్ (వాటర్ ప్రూఫ్) - 600/-
- 2000 పాంప్లెట్స్ - 650/-
- 10 బిల్ బుక్స్(1+1)-800/-
- 10 లెటర్ ప్యాడ్స్ - 850/-
- మగ్ విత్ ప్రింటింగ్ - 150/-
- టీ - షర్ట్ విత్ ప్రింటింగ్ - 175/-
- ఫ్లెక్స్ బేనర్ - అడుగు -10/-
- 32 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ - 50/-
- ఫొటో షాప్ & పేజ్‌మేకర్ డిజైనింగ్స్-50/- నుండి

దాలిరాజా సూపర్ మార్కెట్ దగ్గరలో, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్
7661919418, 8247527348
11375 7/3 - 14/3

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదిల్లో
- రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదిల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదిల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11438 7/3 - 14/3



WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11090 9/3-16/3

WANTED
OFFICE BOY
Qua: 10th Pass/Fail, Age: 18 to 21 Years. Salary : Rs.5100/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11085 7/3 - 14/3

పార్లర్ స్టాఫ్ కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
- క్యాషియర్ • స్టాల్ బోయ్స్
- వంట మాస్టర్ • క్లీనర్స్

94405 55623
11086 7/3 - 14/3

WANTED
Part Time రోజు 4 గం.
డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. నెలకు జీతం : 6000/- + కమిషన్
90528 58067
11382 11/3-18/3

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11381 11/3-18/3

లీడర్
చదవండి ! చదివించండి!!

WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

WANTED
బోయ్స్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు భార్యా,భర్తలు కావలెను. తెలుగు చదవడం మరియు వ్రాయటం రావలెను. ఉచిత వసతి+భోజన సదుపాయం కలదు. ఆకర్షణీయమైన జీతం.
99498 30230
95733 16975
11443 10/3 - 17/3

WANTED
OFFICE ASSISTANT
with Computer Knowledge. Qua: Inter, Age: 18 to 25. Salary : Rs.6600/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11084 7/3 - 14/3

కావలెను
అక్కయ్యపాలెంలో గల ఆఫీసు నందు పనిచేయుటకు హెల్పర్స్ - 2
ఆటో డ్రైవర్లు కావలెను.
9246612502, 0891-2532279
11377 8/3 - 15/3

కావలెను
పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్టాఫ్ వెంటనే కావలెను.
HP పెట్రోల్ బంక్
శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడి ఎదురుగా, పెదవాల్తేరు, వైజాగ్.
98662 76747
88847 44482
11092 11/3-18/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో చేయుటకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. అక్కయ్యపాలెం, ఎంవిపి కాలనీ, ద్వారకానగర్, సీతమ్మధార, హెచ్‌బి కాలనీ, సిరిపురం జం॥, పోర్టు. 8 గంటలు డ్యూటీ. ఆదివారం శెలవు
85220 95122
11506 8/3 - 15/3

కా వ లె ను
త్వరలో ప్రారంభం కానున్న కంపెనీకు ప్రమోషన్ కొరకు ఏజెంట్లు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంలో కావలెను.
91107 94412
11445 11/3-18/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3


కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల స్టాల్ బాయ్స్, దోస మాస్టర్లు కావలెను.
దొండపర్తి జంక్షన్, వైజాగ్.
95532 26222
11507 11/3-18/3

కావలెను
తెలుగులో ధారాళంగా మాట్లాడే 10వ తరగతి చదివిన అమ్మాయిలు 22 సం॥లోపు ఉన్నవారు ఆఫీసు అసిస్టెంట్‌గా (IBL హోమ్ లోన్స్) పనిచేయుటకు కావలెను.
77939 03320
11374 7/3 - 14/3

A P S R T C
మద్దిలపాలెం డిపో విశాఖపట్నం వాల్వో బస్సులో పనిచేయుటకు బాయ్స్ కావలెను
8247669440, 8332885947
11383 11/3-18/3

కావలెను
త్వరలో ప్రారంభంకానున్న జ్యూయలర్ షాపు లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
98660 58809
99514 13821
11378 8/3 - 16/3

FACULTY-TEACHERS
Ladies/Gents (Freshers also) to Teach Maths,Phy, Chem, Bio, Accounts, for 10th, Inter, Polycet Entrance. Sal : 6-10k. Work at VSP, MDP,NAD, GPT, GAJUWAKA, Etc..
WhatsApp or Call
73968 28244
11379 8/3 - 15/3



సమ్మర్ కోర్సులు
- బ్యూటిషియన్
- ఫ్యాషన్ డిజైనింగ్ • టైలరింగ్
- హోటల్ మేనేజ్‌మెంట్
- ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (మాంటిస్సోరి)
- ఎమ్.ఎస్.ఆఫీస్
- కంప్యూటర్ హార్డ్‌వేర్

DTP & Photoshop
Tally-ERP 9 C,C++
- సెల్ రిపేరింగ్

RAJIVE INSTITUTE
94403 01948
11505 6/3 - 13/3

NEW BATCH
RRB; GROUP-D; LOCO PILOT
ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఉభయ సభల్లో గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

నినాదాలతో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో ప్రారంభమైన నిమిషాల వ్యవధి లోనే సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. ముందుగా ప్రత్యేక హోదాపై స్పందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి కాలింగ్ అటెన్షన్ నోటీసు ఇచ్చారు. సభ ప్రారంభం కాగానే సభ్యులు ప్రత్యేక హోదా నినాదాలతో హోరెత్తిం చారు. ప్రత్యేక హోదా.. ఆంధ్రుల హక్కు అంటూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో రాజ్యసభను మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ఇక లోక్‌సభలోనూ ఇదే తరహా సన్నివేశం చోటు చేసు కుంది. నినాదాలు చేస్తూ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లటంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ తెలిపారు.

పార్లమెంట్ ఆవరణలో...

వైఎస్సార్‌కాంగ్రెస్ ఎంపీలు ప్రత్యేక హోదా డిమాండ్ తో తమ నిరసన గళం వినిపించారు. సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వద్ద ఈ ఉదయం నిరసన చేపట్టారు. విజయసాయి రెడ్డి నేతృత్వంలోని ఎంపీలు ప్లకార్డులతో నినాదాలు చేశారు.

ప్రముఖ సినీ నటుడు వంకాయల ఇక లేరు

(మొదటి పేజీ తరువాయి)

కుమారులు, ఇద్దరు మనవులు, ముగ్గురు మనవరాళ్లు, ఒక ముని మనవడు వున్నారు. విశాఖనగరంలో రంగ స్థల కళాకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయనకు సినీ రంగంలో ప్రవేశించే అవకాశం కలగడంతో అప్పటి మద్రాసులో కొన్నేళ్లుపాటు వున్నారు. దాదాపు 184 సినిమాల్లో ఆయన పోషించిన పాత్ర ప్రేక్షకుల ఆదరణ పొందింది. "నీడలేని ఆడది" ఆయన ఆఖరి సినిమా. సీతామహాలక్ష్మీ సినిమాలో "మావి చిగురు" పాట ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఎందరో సినీ రంగానికి చెందినవారు మద్రాసులో స్థిరపడిపోయినప్పటికీ వంకాయల సత్యనారాయణ మాత్రం తమ పుట్టిన ప్రాంతంపై మక్కువతో మళ్లీ విశాఖ వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. ఎప్పటిలాగే నగరంలో కళాకారులను ప్రోత్సహిస్తూ పలు ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా వారిలో నూతనుత్తేజాన్ని కలిగించారు. నగరానికి చెందిన ఎందరో కళాకారులకు సినీ రంగంలో కూడా అవకాశం కల్పించిన ఘనత సత్యనారాయణకే దక్కుతుంది. ఇటీవల "గుణ నిధి" పేరిట కళాభారతిలో గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించారు.

పలువురు సంతాపం

వంకాయల సత్యన్నారాయణమూర్తి మృతితో విశాఖ కళారంగం శోకసంద్రంలో మునిగి పోయింది. గొప్ప నటుడ్ని కోల్పోయామంటూ పలువురు కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నివాసంలో పార్థవదేహాన్ని దర్శించుకొని తమ సంతాపం తెలిపారు. వంకాయల సత్యనారాయణమూర్తి సోదరులు, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం ట్రస్టు మాజీ చైర్మన్ వంకాయ తాతాజీని, సత్యన్నారాయణమూర్తి కుటుంబ సభ్యులను ప్రముఖులు, కళాకారులు పరామర్శించారు. కాగా సత్యన్నారాయణమూర్తి అంతిమ యాత్ర సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఆయన సోదరుడు వంకాల తాతాజీ తెలిపారు.

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ రచ్చరచ్చ

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టిన కాసేపటికే.. కాంగ్రెస్ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గవర్నర్ నిల్చున్న వెల్‌లోకి చొచ్చు కొచ్చే ప్రయత్నం చేశారు. అంతలోనే వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు సభ్యులు బడ్జెట్ ప్రతులను చింపేసి గవర్నర్‌పైకి విసిరే ప్రయత్నం చేశారు. ప్రసంగం పూర్తైన అనంతరం సభ రేపటికి వాయిదాపడింది. మార్చి 15న మంత్రి ఈటల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగిలే సభ్యులను.. సమావేశాలు ముగిసేంతవరకూ సస్పెండ్ చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు.

బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు: ప్రసంగంలో గవర్నర్ నరసింహన్

బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని గవర్నర్ నరసింహన్ అన్నారు. తెలంగాణ శాసన సభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు గోదావరి, కృష్ణా జలాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. శాసనసభ సమావేశాలు నిర్మా ణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న్యాని తెలిపారు. రాష్ట్రంలో అధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని.. అందు వల్లే ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంది స్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23లక్షల పంపు సెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్ల వెల్లడించారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా చేనేతలకు ఆసరాగా నిలుస్తోం దన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు.

ప్రభుత్వం రవాణా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ తెలిపారు. గతేడాది హైదరాబాద్ మెట్రోరైల్ ప్రారంభమైందని.. పీపీపీ పద్ధతిలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొదటి దశలో భాగంలో 30కిలోమీటర్ల మార్గం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జాతీయ రహదారులను జిల్లా, మండల రహదారుతో అనుసంధానం చేస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లో ఏర్పాటు కాబోతున్న మెగా టెక్స్ టైల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం 23 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక విద్యుదుత్పత్తిలో గణనీయమైన ప్రగతి సాధించిందని.. పరిశ్రమలకు పవర్ హాలిడేలను ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.



ఉద్యమం పీక్ స్టేజ్‌కి వెళ్ళాక ఎస్కేప్ అయిపోతారని మీమీద గట్టి నమ్మకం సార్ జనాలకి..!

మూతల మద్యంపై చీప్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారా? మూడు సంవత్సరాల్లో 20 కేసుల్ని పట్టుకున్నామని ఏదో ఘనకార్యం చేసినట్టు చెప్పడం ఎంతవరకూ సబబో ఈ అధికారులే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కేసులు దర్యాప్తు చేస్తు న్నప్పుడు పత్రికలు తమ దగ్గరున్న నిర్దిష్ట సమా చారాన్ని అందివ్వవలసిన బాధ్యతను గుర్తెరిగి తమ పాత్రను పోషిస్తాయి. ఎన్నో కీలకమైన కేసుల్లో పత్రికల పాత్రవల్లే నిజా నిజాలు బయటకు వచ్చి శిక్షలు పడ్డాయి. కానీ తమ సంఘం సభ్యులపై అవి నీతి ఆరోపణలు వచ్చినప్పుడు వాటి దర్యాప్తు పూర్తయి నివేదిక వచ్చేంత వరకు సంఘం వేచి చూడాలి. దర్యాప్తులో ఉన్న సమయంలోనే తమ అధి కారులను వెనకేసుకు రావడం ఏ సంఘానికి మంచిది కాదు. ఆ అవినీతిలో వాటాలు వుంటే తప్ప ఇలాంటి సంఘాలు అవినీతిపరుల్ని వెనకేసుకు రారు. మరి ఈ సంఘ పెద్దలు వెనకేసుకు వస్తు న్నారంటే మరి అందరూ ఏ విధంగా అర్థం చేసు కుంటున్నారో ఆలోచించుకోవడం మంచిది.

ఇరాన్‌లో కూలిన టర్కీ విమానం

ఇస్తాంబుల్/షార్జా : అరబ్ ఎమిరేట్స్ నుంచి ఇస్తాంబుల్ వెళ్తున్న టర్కీకి చెందిన ప్రైవేటు జెట్ విమానం కూలిన ఘటనలో అందులో ఉన్న 11 మందీ మృతి చెందారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 370 కిలోమీటర్ల దూరంలోని షార్-ఇ-కోర్డ్ సమీపంలో ఓ పర్వతాన్ని ఢీకొని విమానం కూలిపోయినట్టు ఇరాన్ అధికారిక టీవీ చానల్ తెలిపింది. కొండను ఢీకొన్న వెంటనే విమానంలో మంటలు చెలరేగాయని, అందులో ఉన్న 11 మంది మహిళలు సజీవ దహనం అయ్యారని ఇరాన్ పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే సమీప గ్రామాల్లోని ప్రజలు ఘటనా స్థలానికి చేరుకున్నారని, అప్పటికే అందరూ మృతి చెందారని ఎమర్జెన్సీ బృందం అధికారిక ప్రతినిధి మోజ్తాబా ఖలేది తెలిపారు. మృత దేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్టు చెప్పారు. విమానం కూలిపోవడానికి ముందు ఇంజిన్ నుంచి పొగలు రావడాన్ని చూశామని స్థాని కులు చెబుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం విమానం షార్జా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన గంట తర్వాత ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఇటీవల ఇరాన్‌కే చెందిన రెండు ఇంజిన్ల టర్బోప్రోప్ విమానం కూలిన ఘటనలో 65 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ
విజయవాడ
84650 56299
11093 12/3-19/3

TODAY CLASSIFIEDS

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET
CRASH COURSE
COACHING
11094 12/3 - 19/3

PASSPORT MISSING
I, VELANGAN RAJU MAROTHI S/o Apparao Marothi Lost my passport No. H2948696 while travelling from My Home Anthony Nagar to Collector Office Road.
"If aneyone found plese intimate."
Address:
Flat No. 202, Anand Plaza, D.No. 14-6-7/7/A, Anthony Nagar, Maharanipeta, VSP-02
97039 99823
11095 Oneday

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

22న మాతృమూర్తి సేవా పురస్కారాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఈనెల 22న మేడా బుజ్జమ్మ ప్రథమ వర్ధంతి సం దర్భంగా విశాఖ పౌరగ్రంథాలయంలో ఆరోజు సాయంత్రం ఆరుగంటలకు పలువురు మాతృమూర్తి సేవా పురస్కారాలను సుసర్ల సర్వేశ్వర శాస్త్రి, సిద్ధారెడ్డి రామచంద్రారెడ్డి, వేముల బంగారాచారి, నారాసింహ వెంకట రమణ రాజు, గుడ్ల ప్రకాశ్ రెడ్డికి అందజేయనున్నట్టు మేడా బుజ్జమ్మ మెమోరియాల్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మేడా మస్తాన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆస్తుల లీజులు ఆపాలి

సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గంగారావు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న గంగారావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విశాఖను అమ్మేస్తున్న చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలను తక్షణమే ఆపాలని, జీవీఎంసీ క్వార్టర్స్ స్థల లీజు ఒప్పందాన్ని రద్దుచేయాలని సిపిఐ(ఎం) నగరకార్యదర్శి బి గంగారావు తెలిపారు. సోమవారం జగదాంబ సీపీఎం నగరకార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అత్యంత విలువైన ప్రాంతమైన సంపత్‌వినాయక గుడి వద్దవున్న జీవీఎంసీ ఉద్యోగు క్వార్టర్స్ స్థలాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట ఎస్‌పీఐ అను ప్రైవేట్ సంస్థకి కారుచౌకగా లీజుకు కట్టబెట్టడాన్ని సీపీఎం నగరశాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రూ.200కోట్ల విలువచేసే సుమారు 2.7ఎకరాల స్థలాన్ని సంవత్సరానికి కేవలం రూ.4.28కోట్ల కు 33సంవత్సరాలకు లీజుకివ్వడం దారుణమన్నారు. ఇదేస్థలాన్ని పీపీపీ విధానంలో ప్రత్యూషకంపెనీకి 2011సం.లో ఏడాదికి రూ.5కోట్లు సుమారుగా ఒప్పందం కుదుర్చుకుని చివరకు ప్రజావ్యతిరేకతతో నిలిపివేశారని గుర్తుచేశారు. ఈనెల 8వతేదీన విడుదలచేసిన జీవోనెంబరు 93 ప్రకారం చూస్తే ఈ లీజు ఒప్పందం వెనుక పెద్ద రాజకీయ అవినీతి, కోట్ల రూపాయిల దనం చేతులు మారినట్లు స్పష్టమవుతోందన్నారు. ఇటీవల రూ1500కోట్లు విలువచేసే భూమిని లూలా సంస్థకు అప్పుజెప్పే ఒప్పందం చేశారన్నారు. గతంలో జూపార్కు సెంట్రల్‌పార్కులను కూడా పీపీపీ పద్ధతిలో టీడీపీ వారికి కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. త్వరలో శివాజీపార్కు, కైలాసగిరి, వుడాపార్కు, సెంట్రల్ పార్కులను కూడా 99సంవత్సరాలకు పీపీపీ పద్ధతిలో అధికార పార్టీనాయ కులకు కట్టబెట్టే ప్రయత్నంచేస్తుందన్నారు. విశాఖప్రజలు ఉద్యమం లా బయలుదేరి ప్రభుత్వ విధానాలను అరికట్టాలన్నారు. ప్రతిరోజు ప్రజలకి సరఫరాచేసే మంచినీటి వ్యవస్థను కూడా 10సంవత్సరాలపాటు పీపీపీ పద్ధతి లో ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విశాఖ సముద్రతీరాన్ని, చుట్టుప్రక్కల వున్న7 కొండల్ని ఇప్పటికే కార్పొరేట్ సంస్థలకు అమ్మేసి టీడీపీ పార్టీ ఫండ్ గా వేలకోట్లు దోచేస్తున్నారన్నారు. విశాఖను అమ్మేసి చంద్రబాబు సొమ్ముచేసుకోవడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండి స్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో నగరకమిటీ సభ్యుడు వి కృష్ణారావు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం

- ఘనంగా వైసీపీ ఆవిర్భావదినోత్సవం
- రానున్న ఎన్నికల్లో విజయకేతనం వైసీపీదే
- నగరఅధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్


జెండా ఎగురవేస్తున్న తైనాల, మళ్ల

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: నగరంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ 8వ ఆవిర్భావదినోత్సవం ఘనంగా జరిగాయి. వైఎస్‌ఆర్ ఆశయాలు, రాజశేఖర్ రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్ళేందుకు ఆవిర్భవించిన వైసీపీ పార్టీ 8సంవత్సరాలు పూర్తిచేసుకుందని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ అన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పార్టీజెండా ఎగురువేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలును తుంగలో తొక్కారని, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని వెల్లడించారు. అనాడు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని వెల్లడించారు. అటువంటి మహనీయుడు ఆశయాలను తూచతప్పకుండా అమలు చేయాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళు న్నారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోసం వైసీపీ పోరాటం చేస్తుందన్నారు. రైల్వేజోన్, ప్రత్యేక్య నిధులు, ప్రత్యేక హోదాపై అనేక కార్యక్రమాలు చేపట్టి కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు దోబూచులతో ప్రజలకు తీవ్రనష్టం జరిగిందని, బాబు దుబారాతో రాష్ట్రం మరింత లోటుబడ్జెట్‌లో కూరుకుపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే జగదాంబ దరి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తైనాల విజయకుమార్, వంశీకృష్ణ యాదవ్, సత్తిరామకృష్ణరెడ్డి, తిప్పల నాగిరెడ్డి, కొండరాజీవ్, పసుపులేటి ఉషాకిరణ్, గరికిన గౌరీ, రొంగలి జగన్నాథ్‌రావు, బర్కత్ అలీ, బిహెచ్ ఫరూక్, కోలాగురువులు, బెఆర్ పాత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

గణబాబు అరోపణలు చేయడం సరికాదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న 40వ వార్డు కార్యదర్శి జ్ఞానేష్

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పై అరోప ణలు చేయడం సరికాదని టీడీపీ 40వ వార్డు కార్యదర్శి సదరం జ్ఞానేష్ అన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే గణబాబుపై ఇటీవల నగరంలో వైకపా సమ న్వయ కర్త మళ్ల విజయ ప్రసాద్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ మర్రిపాలెం వద్ద అందోళన చేపట్టారు .ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వ లేక ఇటువంటి విమర్శలు చేస్తున్నారని అయన విమర్శించారు. ఈకా ర్యక్రమం లో వార్డు మహిళా అధ్యక్షురాలు జనరపు మంగమ్మ , ప్రచార కార్య దర్శి కర్రి రామకృష్ణ , ప్రసాద్, బాను స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

గణబాబు చిత్రపటానికి పాలాభిషేకం



43వ వార్డు అధ్యక్షుడు తరగడం రాజశేఖర్ అధ్వర్యంలో కార్యకర్తలు అర్రీపేట గేటు వద్ద సోమవారం పశ్చిమ నియోజకవర్గ శాసనస భ్యుడు పెతకంశెట్టి గణబాబు చిత్రపటానికి సు మారు వంతు బిందెలతో క్షీరాభిషేకం (పాలా భిషేకం) చేపట్టారు .ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సం ఖ్యలో మహిళలు పాల్గొన్నారు

ప్రజావ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

ఈనెల 15న దేశవ్యాప్త నిరసనలు
సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి జగ్గునాయుడు


రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న జగ్గునాయుడు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని విశాఖనగర సిఐటియూ ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నగర సిఐటియూ ప్రధాన కార్యాలయంలో కార్మిక, ఉద్యోగసంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తూ దేశ ఆర్థిక, ఉద్యోగ వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. గత బడ్జెట్ లో ప్రభుత్వ సంస్థలను అమ్మిరూ.72వేల కోట్లు ఆర్జిస్తామని చెప్పి సుమారు లక్షకోట్లు ఆర్జించామని గొప్పలుచెప్పిన ఆర్థిక మంత్రి ఈబడ్జెట్ లో కూడా రూ.80వేలకోట్లు ఆర్జిస్తామని దాంభికాలు పలుకుతూ ప్రజాధనాన్ని అమ్మేస్తున్నారన్నారు. రాజ్యాంగప్రకారం కార్మికులకోసం వున్న 44చట్టాలను అయిదు లేబర్‌కోడ్స్ గామార్చేసి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఒక్క రవాణా రంగంపై ఆధారపడి సుమారు 20కోట్ల మంది జీవనం సాగిస్తున్నారని వారిపై గుదిబండలాంటి నూతన రవాణా చట్టాన్ని తెచ్చి వారి బ్రతుకులతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. ఏఐటియూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సిహెచ్. మసేన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమానపని సమాన వేతనం అమలుచేయాలన్నారు. ఇప్పటికే హిందుస్థాన్ జింక్‌ను మూతపడేలా చేసింది. స్టీల్ ప్లాంట్‌లో 10శాతం, డీసీఐని 100శాతం అమ్మకానికి రంగం సిద్ధమైందన్నారు. ఏడవ పే కమీషన్ సిఫార్సుమేరకు కార్మికులకు కనీసవేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. అధికార దాహంతో దేశ లౌకిక పునాదులు పెకిలిస్తున్నారని అంబేద్కర్, లెనిన్ వంటి మహనీయుల విగ్రహాలు విరగ్గొట్టడం వారి హింసా సాంస్కృతికి పరాకాష్టన్నారు. సిఐటియూ జగదాంబ జోన్ కార్యదర్శి వై.రాజు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన 12 డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే తీర్చాలన్నారు. 1)ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలి. 2)రక్షణరంగం, రైల్వే, చిల్లరవర్తకాల్లో విదేశీ పెట్టుబడులు అనుమతించరాదు. 3) కార్మికులకు కనీసవేతనం రూ.18వేలు ఇవ్వాలి. 4)ఎంవీ యాక్టు సవరణ బిల్లు రద్దుచెయ్యాలి. 5) సీపీఎస్ పెన్షన్ స్కీంను రద్దు చెయ్యాలి. 6) బోనస్, ఇఎస్ఐ, పిఎఫ్‌లపై సీలింగ్ ఎత్తివెయ్యాలి తదితర డిమాండ్లను తీర్చాలన్నారు. ఈసమావేశంలో వివిధసంఘాల నాయకులు వి.సతీష్, ప్రసాద్, పిఈసిహెచ్‌వి సాగర్, కె.అప్పలనాయుడు, ఎం.సూరీడు, పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

పే కమిటీ రిపోర్ట్‌ను అమలు చేయాలి

అమరణనిరహారదీక్షలో ఎన్‌యూజీడీఎస్ డిమాండ్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జీడీస్ పే కమిటీ రిపోర్ట్‌ను తక్షణమే అమలు చేయాలని నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ నాయకులు డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మినారాయణ అమరణ నిరహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత తపాల శాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు సుమారుగా 2లక్షల 75వేల మంది వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కమలేశ చంద్ర కమిటీ రిపోర్టును కేంద్రప్రభుత్వంకు పంపించి 20 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దానికి నిరసనగా ఈ రోజు అమరణనిరహారదీక్ష విశాఖ కేంద్రంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా మూడు డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, జీడీలకు సివిల్ సర్వెంట్ హోదా లభించుటకు అనుకూల మైన ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్ రూల్స్ 1964ను తిరిగి కల్పించి, దానికి అనుగుణంగా ప్రస్తుత జీడిఎస్ కాండక్ట్ ఎంగెజ్‌మెంట్ రూల్స్ 2011ను మార్చలని, కమలేశ్ చంద్ర రిపోర్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కేంద్రం సంఘం సహాయ కార్యదర్శి వాసురెడ్డి శివాజీ, సర్కిల్ సెక్రటరీ ఆలిండియా అధ్యక్షుడు సిహెచ్.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.


నిరహార దీక్ష చేస్తున్న ఉద్యోగులు

కూలీ రేట్లు పెంచాలి

ఎఐటీయూసీ, సిఐటీయూ డిమాండ్



నిరసన తెలుపుతున్న కార్మికులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ముఠా కార్మికుల కూలీరేట్లు పెంచాలని విశాఖపట్నం జిల్లా ముఠా కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఎఐటీయూసీ, సిఐటీయూ సంయుక్త అధ్వర్యంలో పూర్ణమార్కెట్ అల్లూరి విగ్రహం నుండి స్ప్రింగ్‌రోడ్డు మీదుగా యాజమాన్య అసోసియేషన్ షాపుల ముందు ధర్నా చేపట్టారు. ఈ మేరకు నాయకులు మీడియాతో మాట్లాడుతూ కూలీ రేట్లు పెంచుతూ ఎగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే తమ డిమాండ్‌లను పరిష్కరించకపోతే పనులు బంద్ చేస్తామని హెచ్చరించారు. కూలీ సంబంధించిన ఏ సమస్యను కూడా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం. మన్మథరావు, సిఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బారావు, మేస్త్రీలు సాంబయ్య, ఆదినారాయణ, అప్పలరెడ్డి, నాయుడు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న జూడాలు

డిమాండ్లు నెరవేర్చేవరకు ఉద్యమం చేస్తాం

అయిదోరోజుకుచేరిన జూడాల సమ్మె
జూడాల సంఘం అధ్యక్షుడు కోదండరాం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకూ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని జూనియర్ డాక్టర్ల విశాఖజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోదండరాం తెలిపారు. ఈనెల 8వతేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారన్న విషయం తెలిసిందే. సోమవారం అయిదోరోజుకు చేరిన సమ్మెలో నగరంలోని సుమారు 300మంది డాక్టర్లు సరస్వతీ పార్కునుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేజీహెచ్ ఆవరణలో ఏర్పాటుచేసిన శిభిరానికి చేరుకుని సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ గత సెప్టెంబరు నుంచి వున్న బకాయిలు తక్షణమే చెల్లి_స్తూ, స్టైఫండ్, హెనోరియంలను 15శాతం వరకూ పెంచాలని డిమాండ్ చేశారు. రోగులకు అసౌకర్యం కలుగ కుండా అత్యవస రసేవలకు హాజరవు తున్నామన్నారు. ఏఎంసీలో గతంలో ఇలాంటి సమస్యలు తలెత్తినపుడు అప్పటి ప్రిన్సిపల్స్ విద్యార్థుల తరుపున డిఎంఈతో పోరాడి ట్రెజరీలో అకౌంట్ల ఫ్రీజింగ్ తెరిపించి న్యాయం చేశారన్నారు. ప్రస్తుతం ఆపరిస్థితి లేదని వాపోయారు. పీజీ విద్యార్థుల రిజిస్ట్రేషన్ వంటి న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ప్రభుత్వ అలసత్వం వహించడం దారుణమన్నారు.

రోగులతో ఆసుపత్రులు కిటకిట:

విశాఖలో ప్రధాన ఆసుపత్రులైన కేజీహెచ్, వీజీహెచ్, ఈఎస్‌టీ వంటి ఆసుపత్రులలో వైద్యులులేక రోగులతో కిటకిటలాడుతున్నాయి. గంటలకొద్దీ క్యూలో నిల్చున్నా వైద్యం అందక దూరప్రాంతాలనుంచి వచ్చిన రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కేజీహెచ్ 15నెంబరు ఓపీలో ముగ్గురు డాక్టర్లు విధుల్లో వున్నప్పుడే గంటలు పట్టేది. జూడాల సమ్మెతో రోగులు అందరికీ వైద్యం అందడం లేదు. ఆర్థో, గైనిక్, న్యూరో తదితర అన్ని విభాగాల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇలాంటి పిరిస్థితులు తలెత్తినపుడు నాన్‌టీచింగ్ విభాగాలైన ఫిజియాలజీ,ఫేథాలజీ, బయో కెమిస్ట్రీ, పెరిఫెరీ వంటి విభాగాల్లో వున్న సిబ్బందిని తీసుకొచ్చి వైద్యం అందించేవారు. రోగులతాకిడి తగ్గేవిధంగా ఆసుపత్రి అధికారులుగాని, ప్రభుత్వం గాని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రాజీనామాలు ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు సోమవారం ఉదయం పార్టీ ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాని మోడీపై విశ్వాసం ఉందంటూ జాతీయ ఛానల్‌లో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. మోడీపై అంత విశ్వాసం ఉంటే అవిశ్వాసం ఎందుకు పెడుతున్నారని వైకాపాను చంద్రబాబు ప్రశ్నించారు. ఒకవైపు కేంద్రంపై విశ్వాసం ఉందని చెబుతూనే మరోవైపు అవిశ్వాసం పెడతామని అంటున్నారని... ఈ దొంక తిరుగుడు ఏమిటని వైకాపాపై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ వైఖరి స్పష్టంగా వుందని, రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదని ఎంపీలకు స్పష్టం చేశారు. ప్రజల మనోభావాల ప్రకారం పోరాటం ఉధృతం చేయాలని సూచించారు. సభ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయవద్దని, లక్ష్యం నెరవేరేదాకా పోరాటం సాగించాలని దిశానిర్దేశం చేశారు. ఇది చాలా కీలక సమయమని ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీలకు సూచించారు. విభజన చట్టం పూర్తిగా అమలు చేయాలని, పార్లమెంట్లో ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఉభయ సభల్లో ప్రస్తావించాలని, కేంద్ర మంత్రి పదవులకు ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో అందరికీ వివరించాలని సుజనాచౌదరి , అశోక్ గజపతి రాజులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిధుల మంజూరుకు సులభ మార్గం ఉంటే క్లిష్టమార్గాలు ఎందుకు ఎంచుకుంటున్నారని కేంద్రాన్ని ప్రశ్నించారు. నిన్నటి దాకా స్పెషల్ అసిస్టెన్స్ మెజర్ అని, ఇప్పుడేమో స్పెషల్ పర్పస్ వెహికల్ అంటున్నారని.., ఎందుకీ డొంక తిరుగుడు వ్యవహారాలు చేస్తున్నారని నిలదీశారు. కేంద్రం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ప్రత్యేక హోదా సాధనే మన లక్ష్యమని ఎంపీలతో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ స్తంభింప చేస్తున్నాం, కేంద్రం నుంచి వైదొలిగాం, ఇంకా దశలవారీగా పోరాటం ఉధృతం చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఏవీటెక్‌కు 'పోలీస్' సపోర్టు

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్ : నగరంలో హైటెక్ మోసానికి పాల్పడి కోట్లాది రూపాయలు నొక్కేసి బోర్డు తిప్పేసిన ఏవీటెక్ వ్యవహారంలో బాధితుల్లో రోజు రోజుకు ఆందోళన పెరుగుతోంది. నిరుద్యోగుల బలహీనతను ఆశరగా చేసు కొని విదేశాల్లో ఉద్యోగాలంటూ ఏవీటెక్ 5 కోట్ల రూపాయల వరకు దండు కొని బాధితులకు మోసం చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబరు నెలలో నగరంలోని ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదు అయింది. అయితే నెలలు గడుస్తున్నా.. ఈ కేసు విషయంలో పురోగతి లేకపోవడంతో బాధితుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది. కేసు విషయంలో ద్వారకాజోన్ పోలీసులు తీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విదేశీ ఉద్యోగాలపై ఆశలు పెంచుకున్న అనేక మంది నిరుద్యోగులు అప్పులు చేసి, తమ ఇంట్లో బంగారం, విలువైన వస్తువులు విక్రయించి సంస్థ నిర్వాహకులకు అందచేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన దాదాపు 850 మంది అభ్యర్థులు ఒక్కొక్కరు 50 వేలు రూపాయలు చొప్పున ఏవీటెక్ సంస్థ నిర్వాహకులు ఎం.అనిల్ వర్మకు అందచేశారు. అయితే పలు విధాలు గా బాధితులను తిప్పించుకున్న నిర్వాహకుడు ఆఖరికి వారికి నామం పెట్టి విదేశాలకు చెక్కేసిన విషయం విధితమే. కువైట్‌లో ఉద్యోగాలు పేరిట అనిల్ చేసిన వ్యవహారంపై రోజు రోజుకు ఫిర్యాదులు కూడా అధికం అయ్యాయి. అభ్యర్థు లకు వైద్య పరీక్షల నెపంతో ముంబై, హైదరాబాద్, చెన్నైకి పంపించేవాడని, దీంతో తమ వద్ద భారీగా డబ్బులు గుంజడంతో పాటు, వ్యయ,ప్రయాశలకు గురిచేసినట్టు బాధితులు చెబుతున్నారు. విశాఖలో మెడికల్ కేంద్రం లేదని, అయితే అక్కయ్యపాలెంలోని సంఘం ఆఫీసు వద్ద మోరీ క్లీనిక్‌లో మెడికల్ టెస్టులు నిర్వహిస్తామంటూ నమ్మబలికి మరికొంత సొమ్ములు వసూళ్ళు చేసినట్టు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ముంబాయిలోనే నెల రోజులు పాటు మకాం వేయాల్సి వచ్చిందని బాధితులు తెలిపారు. [illegible] ఉద్యోగాలతో పాటు మరో వైపు అకౌస్టిక్ విజన్ అసోసియేట్స్(ఓవీసీ) ప్రవేటు లిమిటెడ్ పేరిట కూడా బాధితుల నుంచి అదనంగా సొమ్ములు గుంజాడని, ఈ నేపథ్యంలో పలువురు అభ్యర్థులకు సంబంధించి పాస్‌పోర్టులు తీసుకొని డ్రామా ఆడినట్టు పేర్కొంటున్నారు. అనిల్‌పై ఇవే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా అనేక కేసులున్నాయన్నారు. ఛీటింగ్‌లో ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. గతంలో హైకోర్టులో కూడా అయనపై కేసు నమోదు అయింది. సౌదీలో ఓ సర్వేయర్ డిపార్ట్‌మెంట్ సంస్థకు సంబంధించిన సంస్థకు ఏవీటెక్ సంస్థ నిర్వాహకుడు అనిల్ వర్మ మోసం చేశారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ హైకోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఇలా వివిధ ప్రాంతాల్లో మోసం చేస్తూ పెద్ద ఎత్తున బాధితుల నుంచి కోట్లాది రూపాయలు వసూళ్ళు చేసిన అనిల్ చట్టం కళ్లుకప్పి తప్పించుకు తిరగడం గమనార్హం.

పోలీసుల తీరుపై అనుమానాలు

ఈ కేసు విషయంలో పోలీసులు అనుసరిస్తున్న తీరుపై పలువురు బాధితు లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అది నుంచి ఈ కేసు విషయంలో పోలీసులు చురుగ్గా వ్యవహరించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా కేసులో నిందితులు ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొన్ని చట్టం ముందు నిలబెట్టే పోలీసులు నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్న ఒక మోసగాడి విషయంలో అడుగు ముందుకు వేయకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోట్లాదిరూపాయలు వసూళ్ళ చేసిన అనిల్ వర్మ తన అర్థబలం, పలుకుబడిని ఉపయోగించుకుని పోలీసులను సైతం మేనేజ్ చేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేసు విషయంలో పోలీసులు అచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఫిర్యాదులు దారులు వెళ్లి పోలీసులుకు ఈ కేసు విషయమై ప్రశ్నించగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో వారిలో ఆందోళన మరింత పెరిగింది. ఆస్తులన్నీ అనిల్ పేరిట కాకుండా ఆయన భార్య పేరిట వున్నాయంటూ ప్రచారం జరగడంతో బాధితులు వాపోతున్నారు. ఈమేరకు బాధితులకు అండగా వుండి న్యాయం జరిగే విధంగా పోలీసులు చట్టపరంగా తగు చర్యలు తీసుకోవల్సింది పోయి, కేసు విషయంలో కాలయాపన వేయడం పట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం కోసమని ప్రయత్నించిన తమకు ఉద్యోగం రాకపోగా, కనీసం తాము కట్టిన డబ్బులైనా తిరిగి ఇప్పించకపోవడం విచారకరమని, ఇప్పుడు తాము ఉద్యోగ వేట మాని,ఈ కేసు విషయమై పోలీసు స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.

కలెక్టర్‌కు వినతి

ఎం.అనిల్ వర్మ ఉచ్చులో పడ్డ బాధితులు పోలీసుస్టేషన్‌లో చేసే ఫిర్యాదుల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతోంది. నెలలు గడుస్తున్నా పోలీసులు న్యాయం చేయకపోవడంతో సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందచేసి, తమ సమస్యను వివరించారు. ఈ కేసు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా, తమకు తగు న్యాయం జరిగే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అలాగే నగర పోలీస్ కమిషనర్ యోగానంద్‌ను కూడా కలిసి వినతి పత్రం అందచేస్తున్నట్టు బాధితులు తెలిపారు.

39వ వార్డులో చంద్రన్న విలేజ్‌మాల్ ప్రారంభం


చంద్రన్న విలేజ్‌మాల్‌ను ప్రారంభిస్తున్న లాలం భవాని, జిల్లా కలెక్టర్

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 39 వార్డు మాధవధారలో సోమవారం కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి చంద్రన్న విలేజ్ మాలను ప్రారంభించారు .ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లాలో 500 వందల వరకు ఈ విలేజ్ మాల్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ఆదేశాను సారం జాయింట్ కలెక్టర్ సృజన అధ్వర్యంలో మరో 2 నెలల్లో ఈ మాల్‌లు ఏర్పాటు చేయుదానికి కసరత్తు చేస్తున్నామని తెలిపారు

బయట దొరకు చౌక దుకాణాల కంటే సరసమైన ధరకు ఈ చంద్రన్న మాల్లో నిత్యావసర వస్తువులు అతి తక్కువ ధరలకే అందిస్తారన్నారు. ముఖ్యంగా తెల్లరేషన్ కార్డు కలిగిన ఖాతాదారులకు ఈ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలతో తక్కువ ధరలకు ఈ సరుకులు సబ్సిడీపై దొరకని తెలిపారు ముఖ్యంగా రిలయన్స్ గ్రూప్ సంస్థతో ఎంవోయూ ప్రభుత్వం కుదుర్చుకున్నదని తెలిపారు. కనుక స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రములో జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని, జాయింట్ కలెక్టర్ సృజన, డీఎస్ఓ, ఏఎస్ఓ మూర్తి, ఏపీఎన్‌జీవోస్ ప్రతినిధులు వి.వి.వి.ఆర్.సత్యనారాయణ, నవీన్, పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

మానవీయంగా మరణం

ఒక వ్యక్తి అచేతనమైనప్పుడు, జీవించే పరిస్థితి లేనప్పుడు ఆ వ్యక్తి బాధ వర్ణనాతీతం. అదేవిధంగా ఆ వ్యక్తి కుటుంబసభ్యుల పరిస్థితి. ఈ పరిస్థితిని అధిగమించడానికి కారుణ్య మరణం ప్రతిపాదన అవసరమే. అదేవిధంగా కారుణ్య వీలునామాలు అవసరమే. అయితే మన దేశంలో తల్లిదండ్రులను రోడ్డుమీద వదిలివేస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ఈ వీలునామాలు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వంపై ఉంటుంది. అరుణా షాన్‌బాగ్ తీర్పునకు ఈ తీర్పు కొంత కొనసాగింపు మాత్రమే. గౌరవంగా మరణించడం రోగులకే కాదు. అందరికీ అవసరమే. ఎవరికైనా ఎప్పుడైనా మరణం ఎలా రావాలంటే పిలవగానే కువకువలాడుతూపెంపుడు పావురంలా భుజంపై వచ్చి వాలాలినిస్సవడిగా మట్టిలో ఇంకిపోయే బిందువులామాగిపోయి మార్దవంగా నేల రాలే పండులాకాలం ఒడిలోకి జర్రున జారిపోవాలి జీవంశ. తెలుగు కవయిత్రి ఆవేదనాపూరిత కోరిక. ఎంతమందికి మరణం అలా లభిస్తుంది? మహాత్మా గాంధీకి ఒకలాగా, అరుణా షాన్‌బా గ్‌కు మరోలా మరణం వచ్చింది. మన దేశంలో ఆత్మహత్యా ప్రయత్నం నేరం. భారతీయ శిక్షాస్మృతిలోని నిబంధన 309 ప్రకారం ఆ ప్రయత్నం చేసిన వ్యక్తి శిక్షార్హుడు. ఓ వ్యక్తి తన ప్రాణం తాను తీసుకోవచ్చుని, అది రాజ్యాంగబద్ధమని సుప్రీంకోర్టు లో ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన డివిజన్ బెంచి సి.రత్నం వర్సె స్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రకటించింది. ఈ తీర్పును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచి జ్ఞాన్‌కౌర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో తోసిపుచ్చింది. బాధ నివారణ మరణం(యుథనేషియా), సహాయంతో ఆత్మహత్య చేసుకోవడం చట్టబద్ధంకాదని తీర్పు చెప్పింది. రాజ్యాంగంలోని అధికరణ 21లో చెప్పిన జీవించేహక్కులో మరణించే హక్కులేదని కూడా స్పష్టంచే సింది. కానీ ఆ తర్వాత ఈ అభిప్రాయంలో మార్పువచ్చింది. అరు ణా షాన్‌బాగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు కారుణ్య మరణాలకు అనుమతిని ఇచ్చింది. కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో మాత్రమే కారుణ్య మరణాలకు అనుమతిని ఇవ్వడం సమంజసమని కోర్టు పేర్కొంది. అవి.. కృత్రిమ యంత్రాల ద్వారా మాత్రమే మనిషి జీవితాన్ని కొన సాగిస్తున్నప్పుడు. వైద్యపరమైన అద్భుతం జరిగి రోగి మామూలు మనిషిగా మారే అవకాశంలేదని కచ్చితంగా అనుకున్నప్పుడు, అదేవి ధంగా కృత్రిమ యంత్రాలతో ఆ వ్యక్తి జీవితాన్ని కొనసాగిస్తున్నప్పు డు మాత్రమే కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వవచ్చని కోర్టు పేర్కొన్నది. ఈ తీర్పు తర్వాత 2014లో సుప్రీంకోర్టు ముందు మరో కేసు కూడా వచ్చింది. కామన్ కాజ్ సొసైటీ అన్న సంస్థ ఈ కేసులో ఆ వ్యక్తి తనకు కారుణ్య మరణం ప్రసాదించేట్టు వీలునామా రాస్తే ఆ వ్యక్తికి కారుణ్య మరణం వచ్చేవిధంగా చట్టం తీసుకొనిరావాలని సుప్రీంకోర్టును కోరింది. ఆ అచేతనా స్థితిలో వారు తమ చివరి కోరిక ను చెప్పలేరని దరఖాస్తులో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కారుణ్య మర ణం గురించి ఈ కేసులో ఎలాంటి అభిప్రాయం వెలిబుచ్చలేదు. ఆ కేసును రాజ్యాంగ బెంచికి నివేదించింది. సుప్రీంకోర్టు ఈ కేసులో 2018 మార్చి 9న తన తీర్పును ప్రకటిస్తూ వ్యక్తి మరణించడం కూడా గౌరవంగా ఉండాలని పేర్కొంది. అది ప్రాథమికహక్కు అని కూడా పేర్కొంది. కారుణ్య మరణం, మరణం గురించి వీలునామా రాయడం కూడా చట్టబద్ధమేనని కోర్టు పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా, ఎ.కె.సిక్రీ, ఎఎమ్ ఖాన్‌విల్కర్, డి.వై. చంద్రచూడ్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును ప్రకటించింది. ఒక వ్యక్తి అంతిమ వ్యాధితో బాధపడుతున్నప్పుడు అతను బతికే అవకాశం లేనప్పుడు, అతన్ని కృత్రిమ యంత్రాల ద్వారా బతుకును పొడిగించడం అతని బాధను ఇంకా ఎక్కువ చేయడమేనని న్యాయ వాది ప్రశాంతి భూషణ్ సుప్రీంకోర్టు ముందు వాదనలు చేశాడు. తన జీవితాన్ని కృత్రిమ యంత్రాల ద్వారా పొడిగించాల్సిన అవసరం లేదని అతను కాస్త మంచిగా ఉన్నప్పుడు రాసిన వీలునామాను గుర్తించడం కూడా సరైందేనని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. లివింగ్ వీలునామా అంటే ఆ రోగి తాను తెలిసే సమ్మతి ఇవ్వలేని పరిస్థితిలోకి నెట్టివేయ బడినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆ వ్యక్తి స్పష్టంగా చెప్పిన పత్రం. ఆ వ్యక్తి అంతిమ వ్యాధితో బాధపడుతున్నప్పుడు, తిరిగి మళ్లీ మామూలు పరిస్థితికి చేరుకోలేనప్పుడు, తనకు ఇవ్వాల్సిన చికిత్స గురించి చెప్పే పత్రం. కృత్రిమ యంత్రాల ద్వారా అతని జీవితానికి ఇస్తున్న సహాయా లను నిలిపివేయమని ఇచ్చే స్పష్టమైన ఆదేశాలు. అయితే మెడికల్ బోర్డు సూచనలమేరకే ఈ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. తాము ఎలాంటి వైద్యచికిత్సను అందించే పరిస్థితి లేదని మెడికల్ బోర్డు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లివింగ్ వీలునామా ప్రతిపా దనను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఇది దుర్వినియోగమయ్యే పరిస్థితి ఉందని, పబ్లిక్ పాలసీకి విరుద్ధమని కేంద్రం సుప్రీంకోర్టు ముందు వాదించింది. అయితే కారుణ్య మరణాలకు కేంద్ర ప్రభుత్వం తన అంగీకారాన్ని కోర్టుకు తెలియజేసింది. అంటే రోగి మామూలు మనిషిగా మారే అవకాశం లేనప్పుడు, కృత్రిమ యం త్రాలతో కృత్రిమ శ్వాసతో ఆ రోగి జీవితాన్ని కొనసాగించడం సరైంది కాదని సుప్రీంకో ర్టు ముందు కేంద్రం అంగీకరించింది. అచేతన పరిస్థితిలోకి తన జీవి తం మారిపోయిందని రోగి మొదట్లో భావించి నప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి చెప్పే పత్రం లివింగ్ వీలునామా. లివింగ్ వీలునామాలను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించడాన్ని కొంత పరిగణనలోకి తీసుకొని సుప్రీంకోర్టు వీలునామా రాసే విషయంలో, అధీకృతం చేసే విషయంలో కొన్ని మార్గదర్శకాలు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.



రామతీర్థ
9849200385

"జుమా!, పో పో జుమా!!" అంటూ దక్షిణాఫ్రికా ప్రజలు కొద్ది రోజుల ముందర తమ అధ్యక్షుడిని పదవి నుంచి దించేశారు. ఆయన రాజకీయ పార్టీ, దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య పోరాటాల ఖ్యాతి ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కూడా కళ్ళెర్ర చేసి "ఇక చాలు దిగిపో!" అన్నది. తదుపరి విచారణలు జరిగాకా "అధికారాంతము నందు చూడవలయు ఆ అయ్య సౌభాగ్యముల్ " అన్న రీతిన ఈ సంఘటన ఏ పరిణామన్నైనా తీసుకోవచ్చు. అయితే ఆయనకు, ఈ గతి పట్టించిన వారిలో ముగ్గురు గుప్తాలు , 1999 నుంచీ దక్షిణాఫ్రికా పౌరసత్వం పొందిన వాటిమధ్య వాటికే ఉత్పత్తులు, చెల్లింపులు, అప్పులు ఇలా డబ్బు అనేది ఎంతలా చక్రవేగంతో తిరగొచ్చో, చూపించారు గుజరాతీబాంక్ దన్ను గల ఈ ప్రవేటీకరణ మేధావులు.

నలుగురు భార్యలు, ఇరవైమంది పిల్లలు ఉన్న జుమా, ఒక కొడుకు దుడుజెన్ జుమా వీరి కంపెనీల్లో చాలవాటిల్లో భాగస్వామి డైరెక్టర్ , ఇంకా జుమా నాలుగో భార్య, గుప్తాలకు చెందిన ఒక కంపెనీలో నెలకు పన్నెండువేల మూడొందల డాలర్ల అత్యధిక జీతం పొందే ఉద్యోగిని కూడా. కంప్యూటర్ల కంపెనీ, పత్రిక, చానెల్, ఇక దక్షిణాఫ్రికాలో ముఖ్యమైన బొగ్గు గనుల్లో కూడా దూరి, గని పని, వ్యాపార అనుభవం గల గ్లెన్ కోర్ వంటి కంపెనీలను వేధింపులకు గురిచేసి, తమ సొంత గని వ్యాపారం మొదలెట్టారు గుప్తాలు. ఇక్కడ విశేషం ఏమిటీ అంటే, తాము గని నుంచి బొగ్గు తీస్తున్నారు కనుక, ఆ బొగ్గుని దక్షిణాఫ్రికా చానెల్ కూడా పెట్టి, ప్రభుత్వ ప్రకటనల అత్యధిక శాతం తమకే రావాలన్నదాన్ని కూడా సాధించారు .

పబ్లిక్ మాట్లాడారు పత్రికల ద్వారా. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న రాజ్యాంగ బద్ధ బాధ్యతలు మోస్తున్న పబ్లిక్ ప్రొటెక్టర్ పదవిలో ఉన్న మహిళ తన సత్తా ఏమిటో చూపెట్టింది. అక్టోబర్ 2016లో తన పదవి కలామ్ ముగిసే లోగా, ఆమె ఎలా దేశం కొందరి గుప్పిట్లో ఉన్నదో మూడు వందల యాభై పేజీల రిపోర్ట్ ఫైల్ చేసింది. ఒక పక్క జొనాథన్ శాపిరో "జాపిరో" అనే కార్టూనిస్ట్, "రేప్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా" అనే కార్టూన్ తాను జుమా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేసిన వందల కార్టూన్లలో భాగంగా వేశాడు. ఈ కార్టూన్ దేశం అంతటా

రీడింగ్ రూమ్

సిద్ధాంతాలు అప్పట్లో తమ వాగ్దానాలు చేశాయి సమాజ అభివృద్ధి గురించి. వందేళ్లు గడిచి, దాదాపు ప్రపంచంలో దేశాలన్నీ ఏదో కొంత స్వాతంత్ర్యం పొంది, ఆఫ్రికా, ఆసియాల్లో చాలా భాగం, మత / సైనిక నిరంకుశ పాలనల్లో ఉన్నాయి. ఒక సిద్ధాంతం పక్కకు వెళ్ళిపోయి మూడు దశాబ్దాలు కావస్తూ, ఉన్న పెట్టుబడిదారీ సిద్ధాంత పద్ధతుల్లో ప్రపంచం అంతటా నడుస్తున్న పవర్ పాలిటిక్స్, ధన కేంద్రకరణ , అధికార కేంద్రీకరణ లక్ష్యాలుగా ప్రజలను దాదాపు పక్కన పెట్టేస్తూ తమ తమ ప్రాధామ్యాలను అమలు చేస్తున్నాయి.

అది 2011లో ఈజిప్ట్‌లో మనం చూసాము అక్కడ ముప్పయ్యేళ్ళు పాలనలో ఉన్న హోస్నీ ముబారక్, ప్రభుత్వం పద్దెనిమిది రోజులలో, పౌర ప్రతిఘటనకు తల వంచి చరిత్ర చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది. ఇది ఈజిప్ట్,

దక్షిణాఫ్రికాలో ప్రజాస్వామ్య విజయం





కార్టూనిస్టు (సౌత్ఆఫ్రికా)

ఘనులు ఉన్నారు. వీరు ప్రజాస్వామ్య వ్యవస్థలను ఉల్లంఘించడంలో ఘనులు, అంతే కాక ఆ సంస్థల అధికారాలను తమ ప్రయోజనాలకు వాడుకోవడంలో ఈ ప్రైవేటు వ్యాపారస్తులకు దక్షిణాఫ్రికా ప్రయోగశాల గా మారింది.

దక్షిణాఫ్రికా మనకు ఆత్మీయమైన దేశం. గాంధీ యువకుడిగా మెట్టిన దేశం. అక్కడి తొలి విజయాల తోనే, గాంధీజీ, ఇక్కడ మన దేశంలో కూడా తెల్ల వారిని మానసిక అభద్రతకు గురిచేసే గొప్ప స్వాతంత్ర్య పోరాటాన్ని చేశాడు. ఆ పోరాట పద్ధతులు ఇంకా దక్షిణాఫ్రికాలో సజీవంగానే ఉన్నాయని ఇటీవలి సంఘటనలు తెలుపుతున్నాయి. ఉత్తర ప్రదేశ్ , సహరాన్‌పూర్‌లో మసాలా దినుసులు అమ్ముకునే సాదా సీదా కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి, పెద్దన్న అతుల్, అజయ్ మరియు రాజేశ్ గుప్తాలు 2003 నుంచీ అప్పటి దక్షిణాఫ్రికా ఉపాధ్యక్ష పదవిలో ఉన్న జుమా తో తమ సాన్నిహిత్యం పెంచుకుంటూ వచ్చారు. ఈ దగ్గరదనం ఎంతవరకూ పోయిందీ అంటే, వీరిని గుప్తాలు అని కాక "జుప్తాలు" అని ప్రజలు, పత్రికలు వ్యవహరించేంతవరకూ.

తొలుత కంప్యూటర్ల పరిశ్రమ పేరిట 1999లో దక్షిణాఫ్రికాలో అడుగు పెట్టిన వీరి ఆర్థిక విస్తరణ, పారిశ్రామికీకరణ పేరిట పెరిగి, వీరిని దక్షిణాఫ్రికాలో అత్యంత సంపన్న జాబితాలో ఏడో సంఖ్యలో నిలబెట్టింది. అక్కడ వీరి అవకతవక ఆర్థిక లావాదేవీలకు కొమ్ము కాసింది కూడా మరొక గుజరాత్ ఆర్థిక సంస్థే కావడం అనుకోని , ఊహకు అందని సమీకరణం కాదు. అలా బాంక్ ఆఫ్ బరోడా జోహాన్నెస్బర్గ్ శాఖ, వీరి ఆర్థిక లావాదేవీలకు, బినామీ కంపెనీల పేరిట ఏ పనీ, ఉత్పత్తి, ఉపాధులు, లేకుండా, కేవలం డబ్బు చెల్లింపులు బాంకుల ద్వారా, జరిగే వ్యవస్థకు పూర్తి ఊతంగా నిలిచింది. ఇక మొదలైంది ప్రయివేటీకరణ ఆట. బ్రీఫ్ కేస్ కంపెనీల పేరిట, దేశ దేశాల్లో కంపెనీలను చూపెట్టడం, విద్యుత్ అవసరాలకోసం, తిరిగి ప్రభుత్వానికే ఒక రేటుకి అమ్మే పద్ధతి ఉన్నది. వీరు పొందే రేటు, అందరికన్నా చాలా ఎక్కువ. ఇలా సాగుతున్న గుప్తాల "గుప్పిట్లో రాజ్యం ప్రణాళిక" ఇస్టేట్ కాప్చర్" ఏ అడ్డంకులూ లేకుండా సాగుతున్నది. ఒక ముప్పై కంపెనీలను ప్రారంభించి, అందులో నిజమైన బిజినెస్ వ్యవహారాలు కలిగినవి ఒక పది కంపెనీలు ఉండగా, వాటి మధ్య అసలు డబ్బు ఎవరికి చేరిందో తెలీనివ్వని కుటిల పద్ధతుల్లో, డబ్బు చలామణీ (రొటేట్) చేస్తూ, బాంకింగ్ వ్యవస్థను సైతం ప్రలోభంలో లొంగదీసుకుని, అసలు వ్యక్తి లాభం ఎంత భయంకర స్థాయికి వెళ్ళాలో , అక్కడవరకూ, దక్షిణాఫ్రికా లాంటి చిన్న దేశంలోనే, కేవలం ఏడేళ్లలో చేరుకోగలిగారు ఈ ఆధునిక ఆర్థిక అక్రమ గుప్త సామ్రాజ్యాధిపతులు. ఎదిరించిన, వీరి పనులు ఆలస్యం చేసిన మంత్రిత్వ శాఖల్లో కీలక అధికారులు, ఆర్థిక సలహా దార్లు తమ తమ పదవులను వరుసగా కోల్పోతున్న దశ మొదలయ్యింది.

దీనితో నిజానికి దక్షిణాఫ్రికాకు అక్కరలేని అణు ఇంధనం కోసం వెంపర్లాట, దీనికోసం రష్యా సంస్థ "రొసాటమ్" తో ఏకంగా ఆరు న్యూక్లియర్ విద్యుత్ కేంద్రాల కోసం ఒప్పందాలు , వీటిలో గుప్తాలకు, జుమా కి ఆర్థిక లబ్ధి, ఇలా ఏమై పోతోంది దేశం అన్న సందేహాలు తీవ్రమయ్యాయి దక్షిణాఫ్రికాలో. తమ ఆర్థిక అక్రమ ప్రవర్తన వల్ల, దక్షిణాఫ్రికా దేశం, రాజ్య వనరులు వీటిపై, గుప్తాల పెత్తనం, తమకు అధ్యక్షునికి గల సన్నిహితత్వం వల్ల పెరిగిపోయి, ఒకనాటి తెల్ల దొర తనాలను, తీవ్ర వర్ణ వివక్షను అనుభవించిన దేశం, నేడు నల్ల దొరల అతి తెలివితేటలకు తాను బలి కావడమా లేక, ప్రతిఘటించడమా అన్నది ప్రజలకు ప్రశ్నగా, గత ఏడేళ్లుగా వేధిస్తూ వచ్చింది. పనిలో పనిగా వీరు "న్యూ ఏజ్" పేరిట ఒక పత్రిక ఒక టి.వి కార్చిచ్చులా చుట్టబెట్టింది. జుమా రాజకీయ పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ మాట్లాడి, జుమా అధికారం చాలు అని సంకేతాలు ఇచ్చింది కవిత్వం, కథలూ ఏం సాధించాయో కానీ కార్టూన్లు మాత్రం దేశం పట్ల కృతఘ్నులపై రేఖా శతఘ్నుల్లా పేలాయి. ఆ కార్టూన్ లో దక్షిణాఫ్రికా దేశం ఒక నిస్సహాయ వనితగా బలిమిన బంధనాల్లో ఉండగా, తన రేప్ ముగించి , "ఇక మీ వంతే బాస్" అని దేశాధ్యక్షుడు జుమా, గుప్తా సోదరుడు అజయ్ తో అంటున్నట్టుగా ఉన్నది. కొంత అశ్లీలత ఉన్నా, ఇక్కడ రేప్ సంకేతం లైంగికం కాదు సాంఘికం, - యుద్ధాల్లో , తీవ్ర దమన కాండల్లో ,దేశాలకు నష్టం కలిగినప్పుడుఏ రేప్ అనే మాట ఇతరేతర తీవ్ర అర్థాల్లో వాడిన చరిత్ర ఉన్నది. (పోలండ్ దేశం పై సైన్యాల దాడులను రేప్ ఆఫ్ పోలండ్ అనే వ్యవహరిస్తారు). దక్షిణాఫ్రికాలో జుమా అండ్ గుప్తా గాంగ్ ఏమి చేస్తున్నారో, ఇలా ఒక రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న తులి మెడన్నెలా సమర్పించిన రిపోర్ట్ లో ఈ "స్టేట్ ఆఫ్ కాప్చర్" అనే మాట వాడింది . ఆమే దేశ అధ్యక్షుడిని ఈ పరిస్థితి పై కూలంకషంగా విచారించి తమ నివేదిక ఇచ్చేలా న్యాయ కమిషన్ వేయాలని తన రికమెండేషన్ గా తెలిపింది. ఇక కార్టూనిస్ట్ జాపిరో, రెండు సార్లు అధ్యక్ష కార్యాలయం నుంచి పరువు నష్టం దావాలను ఎదుర్కున్నాడు. కొన్ని కోట్ల రాండ్ (దక్షిణాఫ్రికా కరెన్సీ పేరు)లకు ఇవి దాఖలు అయినా, అవి రెండూ కూడా ఉపసంహరించుకోవలసి వచ్చింది వేసిన వారికి. వీరికి హద్దు మీరి సహాయం చేసి, అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలను రిపోర్ట్ చేయని బాంక్ ఆఫ్ బరోడా జోహాన్నెస్బర్గ్ శాఖ, చివరికి మూసేశారు కొద్ది రోజుల కిందట.

1918లో ఇంకా ప్రపంచంలో సగానికి పైగా దేశాలకు స్వాతంత్ర్యం లేదు. రెండు రాజకీయ లిబియా, సిరియా, జోర్డాన్, బహ్రాయిన్, సౌదీ అరేబియా, జోర్డాన్ లలో తన ప్రకంపనలను చూపిన. ప్రజల పంతం ఎరిగిన అరబ్ వసంతంగా ఆనాడు జరిగింది. కొద్ది వారాల కిందట, దక్షిణాఫ్రికాలో జుమా ప్రభుత్వం, నేల పాలు కావడానికి, ఆయన కుమారుడు, ఇంకా చిన్న గుప్తాలు ఫ్యుజిటివ్ హోదాలో (పరారీలో ఉన్న నేరస్తులుగా) దేశాల కద ఉండడానికి, ఆ దేశ ప్రజల, పత్రికల, రచయితలు, కార్టూనిస్ట్ ల, ప్రజా వేదికల పాత్ర, భూమిక ఎంతగానో ఉన్నది.

సుడి గాలి రేగినా , పిడుగావులిందినా అవి ప్రజల పులి పంజాలై దారి మార్పు చేస్తాయి. అది అన్నివేళలా రక్తపాతంతోనే కానక్కరలేదు.

ప్రజాశక్తిపాతంగా కూడా, ఆ సమష్టి చైతన్యం ప్రపంచ పటంలో ఎక్కడైనా సరే దుష్ట దేశాధినేతలను అనామకులని చెయ్యగలదు. తిండి, గుడ్డ,గూడూ, సక్రమంగా ప్రజలకు అందడానికి తగు ప్లానింగ్ లేక , టెక్నాలజీతో హనీమూన్ చేసుకుంటూ, ప్రవేటీకరణ మంత్రం జపిస్తున్న భారత దేశ పాలక, వ్యాపార బృందాల ధోరణులు తట్టుకోలేక ఏడు పదులెల్ల స్వతంత్రయ భారత దేశ పౌర సమాజం, రాజకీయ సంస్కరణ పెద్ద యెత్తున సాంఘిక సంస్కరణ గా స్వీకరించి, సంక్షేమ విధానాల పారదర్శక అమలు సాధ్యమయ్యే "దారి మార్పు" తమ బాధ్యత అని భావిస్తే, ఎవరైనా సరే, ఆ ప్రభంజన జనమతానికి తలొగ్గవలసిందే. గుజరాతీ నమూనా (మోడెల్) వల్ల కలిగే కష్ట నష్టాలకు ఎదురీది ఒక వర్ధమాన దేశంగా నిలబడుతున్న దక్షిణాఫ్రికా ఏం చేసిందో చూసాము. దక్షిణాఫ్రికా కన్నా ఎంతో పెద్దది అయిన భారత్ లో అవధుల్లేని ప్రవేటీకరణ అమలు ఇంకా ప్రశ్న గానే ఉన్నది. అది సుడిగాలులూ, పిడుగావులింతలకు దారి తీయదా మరి?

ఆరోగ్యం



చైనా ఫలాల హవా..

మార్కెట్లో వినియోగదారులను ఆకట్టుకుంటున్న పండ్లు ఆరోగ్యాన్ని అందిస్తాయని ప్రచారం . చైనా దేశపు పండ్లు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఆరోగ్యాన్ని పెంచి శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి యవ్వనాన్ని పెంపొందిస్తాయని ఆ దేశపు పండ్ల కంపెనీలు ప్రచారం చేస్తున్నాయి. ఇప్పుడు చైనా పండ్లు నగర మార్కెట్‌లో ప్రత్యేక ఆదరణ పొందుతున్నాయి. ఈ పండ్లను ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ప్రాంతాలలో సాగు చేసి మార్కెట్ లో సరఫరా చేస్తున్నారు. లిచి, కివి, డ్రాగన్ ఫ్రూట్‌లు మార్కెట్లలోకి వచ్చి దేశీయ ఫలాలను సవాల్ చేస్తున్నాయి. ఆరోగ్యానికి ఔషధ ఫలాలుగా ప్రచారం పొందడంతో అధిక సంఖ్యలో ప్రజలు వీటిని కొనేందుకు ఇష్టపడుతున్నారు.

ఈ పండ్లు నగరంలోని చిన్నచిన్న తోపుడు పండ్లపైన మొదలుకొని షాపింగ్ మాళ్లలో అందుబాటులో ఉంటున్నాయి. వైద్యులుకూడా ఈ పండ్లను తినడం మంచిదేనని సూచిస్తున్నారు.

ప్రయోజనాలు

'కివి' : జ్వరాన్ని తగ్గించడంతో పాటు, ఊబకాయాన్ని నియంత్రిస్తుంది. హృద్రోగులకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మార్కెట్‌లో ఈ పండు ఒక్కింటికి రూ.20 నుంచి 25 వరకు విక్రయిస్తున్నారు.

డ్రాగన్ ఫ్రూట్ : చర్మం తాజా ఉండటంతో పాటు చర్మం మీద ముడతలు పడవు. అంతేకాకుండా బరువు తగ్గడానికి, వెంట్రుకలు రాలిపోకుండా, యవ్వనంగా ఉండేలా చేసే గుణాలు ఇందులో ఉన్నాయి. ఈ ఫ్రూట్ డిమాండ్‌ను బట్టి ఒక్కింటికి రూ.25 నుంచి రూ.35వరకు అమ్ముడవుతోంది.

లిచి : రక్తపోటును నివారిస్తుంది. ముక్కుదిబ్బడ, జ్వరాన్ని తగ్గిస్తుంది. సి, బి విటమిన్ అధికంగా ఉండటంతో విటిని తినేందుకు ప్రజ లు అధికంగా ఇష్టపడుతున్నారు. ఈ పండ్లు పావుకిలోకు రూ.80 నుంచి రూ.100కు అమ్ముతున్నారు.

చరిత్రలో మార్చి 13



1733: ఆక్సిజన్‌ను కనుగొన్న జోసెఫ్ ప్రీస్ట్లీ జన్మించాడు.
1889: హైదరాబాదు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జన్మించాడు.
1940: జలియన్ వాలా బాగ్ దురంతానికి కారకుడైన మైఖెల్ డయ్యర్‌ను ఉద్దమ్ సింగ్ లండన్‌లో కాల్చిచంపాడు.
1963: అర్జున అవార్డును ప్రారంభించారు.
1889 : హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి. రామకృష్ణారావు (మార్చి 13, 1899 - సెప్టెంబర్ 14, 1967) బహుభాషావేత్త, స్వాతంత్ర్యో ద్యమ నాయకుడు, రచయిత, న్యాయవాది. హైదరా బాదు రాష్ట్రానికి తొలి ఎన్నికైన ముఖ్యమంత్రి. రెండు రాష్ట్రా లకు గవర్నరుగా కూడా పనిచేసాడు. రామ కృష్ణరావు 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి దగ్గరలోని పడకల్ గ్రామంలో జన్మించాడు. వీరి స్వగ్రామం బూర్గుల్ల, ఇంటి పేరు పుల్లం రాజు వారు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే వీరి ప్రఖ్యాత గృహనామమైనది. ధర్మవంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుల య్యాడు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివాడు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివినరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశాడు. 1912లో వివాహం జరిగింది. ఆమె 1920లో మరణించడం తో, 1924లో మళ్ళీపెళ్ళి చేసు కున్నాడు. 1923లో హైదరా బాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరాడు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొ న్నాడు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానో ద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నాడు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసాడు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసాడు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖుడు. పార్టీ తరఫున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్రమహాసభకు బూర్గుల అధ్యక్షత వహించాడు. శాసనోల్లంఘన ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని కారాగారవాసం అనుభవించాడు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరా బాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్యమంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యాడు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించాడు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగినపుడు, మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యాడు.

దిన ఫలాలు

మంగళవారం -13-3-2018

మేషం: ఈ రోజు మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవిత భాగస్వామికి కానీ, మీరు ప్రేమించిన వ్యక్తిని కానీ మీ ప్రేమను వ్యక్తపరుస్తారు. వ్యాపార లావాదేవీలు కలిసి వస్తాయి.

వృషభం: ఈ రోజు ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు.

మిథునం: ఈ రోజు మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయడానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవడానికి అనుకూల దినం.మిత్రుల నుంచి సాయం.

కర్కాటకం: ఈరోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు,

సింహం: ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాశం ఉంది. ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

కన్య: ఈరోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం.

తుల: ఈరోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం చేస్తారు.

వృశ్చికం: ఈ రోజు కొంత బద్ధకంగా ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అనవసర ఖర్చులుంటాయి.

ధనుస్సు : ఈరోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచి లాభాలు గడిస్తారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు.

మకరం: ఈరోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది.

కుంభం: ఈరోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతిని కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు.

మీనం: ఈరోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడానికి అనువైన రోజు కాదు.

శ్రీవేంకటేశ్వర వైభవము

అధ్యయనోత్సవము

ప్రవన్నజన పారిజాతవ్మై వేదగిరి యందు అర్చనాతా రమున వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధానమున ధనుర్మాసమున శ్రీ వైకుంఠైకాదశికి పూర్వమునను, పరమునను దివ్యప్రబంధాధ్యయనోత్సవము జరుగును.

అధ్యయనోత్సవము శ్రీవైకుంఠైకాదశికి పదకొండు దినములు పూర్వముగా ప్రారంభమగును. ప్రారంభ దినమున శ్రీస్వామివారికి సాయంకాలారాధనములో తోమాలసేవా అర్చనానంతరము దోశ పడి ఆరగింపు అయిన తరువాత శ్రీ మలయప్ప స్వామివారు శ్రీ భూదేవులతో సహా సేనాధిపతి వారితో సహబయలుదేరి శ్రీవారి ఆలయమునకు దక్షిణ భాగమున యున్న కల్యాణమండపమునకు వేంచేసెదరు. అచ్చట సువర్ణ సింహాసనమును శ్రీభూదేవులతో సహా ప్రాఙ్ముఖముగా సలంకరించెదరు. శ్రీ సేవాధిపతివారు వెనుక పీఠమునందు దక్షిణాభిముఖముగా వేంచేయుదురు. తరువాత శ్రీవారిసన్నిధానమున శాత్తుమొరకాగానే శ్రీ భాష్యకారుల వారు తమ ఆలయము నుండి శ్వేతచ్ఛ త్రాదిమర్యాదలతో మంగళ వాద్యములతో బయలుదేరి శ్రీవారు వేంచేసియున్న కల్యాణమండపమున వేరొక సింహాసనము నలంకరించెదరు. తరువాత శ్రీవారి పరివారము క్రమముగా బంగారు వాకిలి బీగములు వేసి ఆ బీగములు పట్టుకుని వచ్చి శ్రీసేనాధిపతివారి వద్ద వప్పగిత చేసెదరు, తరువాత శ్రీవార్లకు ప్రసాదములు నివేదనము జరిగి శ్రీ సేనాధిపతివారి కిన్ను, శ్రీభాష్య కారుల వారికిన్నీ తిరు పరిపట్టం కట్టిన మీదట దివ్య ప్రబంధాధ్యయనము (పగల్పత్తు) ప్రారంభమగును. తరువాత శ్రీమలయప్పస్వామివారికి హారతి అయి శ్రీసేనాధిపతివారికి పుష్పమాలాసమర్పణము జరిగి మర్యాదలు జరుగును. అటులనే శ్రీభాష్యకారుల వారికి పుష్పమాలా సమర్పణము జరిగి మర్యాదలు జరుగును. తరువాత శ్రీ జియ్యంగారు వారికి సర్కారు వారికి మర్యాదలు జరిగి గోష్ఠికి స్థానబహుమాన పూర్వకముగా చందన తాంబూలప్రసాద వినియోగము జరుగును. పిమ్మట శ్రీమలయప్పస్వామి వారు, శ్రీభూదేవులు, సేనాధిపతి వారు కల్యాణ మండపమునందే వేంచేసి యుందురు. శ్రీభాష్యకారులవారు శ్వేతచ్ఛత్రాది మర్యాదలతో తమ ఆలయమునకు వేంచేయుదురు. పిదప బంగారు వాకిలి తెరచి తీర్థానము జరుగును. ఇట్లుగా పదిదినములు దివ్యప్రబంధాధ్యయనము జరిగి పదకొండవ దినమునందు పగల్పత్తు చిన్నశాత్తుమొర జరుగును. ఇరువదిమూడు వేల పాశురములు దివ్యప్రబంధము అధ్యయనము చేయబడును. మరుదినమగు శ్రీ వైకుంఠైకాదశి దినము నందు దివ్య ప్రబంధాధ్యయనము రాపత్తు ప్రారంభము, వేదపారాయణ ప్రారంభము జరుగును. ఇట్లుగా దివ్య ప్రబంధాధ్యయనము అయిదు దినములు జరిగి ఆరవదినమునందు శ్రీస్వామివారికి శ్రీభూదేవులకు ప్రణయకలహోత్సవము జరుగును. తరువాత నాలుగు దినములు దివ్యప్రబంధాధ్యయనము ఇటులనే జరుగగా ఈ రాపత్తు పదిదినములు పది వందల పాశురములు పూర్తి జరిగి దివ్య ప్రబంధము పూర్తిగా అధ్యయనము జరుగును. గాన రాపత్తు పదవదినమునందు పెద్ద శాత్తుమొర జరుగును.



సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 13-3-2018

బ్రాహ్మణ ఐక్యవేదిక పంచాంగావిష్కరణ

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: ఏపిబ్రాహ్మణ ఐక్యవేదిక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలంబినామ సంవత్సర గంటల పంచాంగావిష్కరణ గోపాలపట్నం కార్యాలయంలో జరిగింది. వంగూరి గణేశ్వరరావు, వడ్డాది ఉదయకుమార్, నందూరి మహేష్‌కుమార్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులకు సన్మానం జరిపించి పంచాంగాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల రాపర్తి శైలజ, ఎఎస్ఎన్ మూర్తి, ఎస్ఎన్ మూర్తి, నేమాని చంద్రశేఖర్ సిద్దాంతి, సూరంపూడి రాంబాబు, వి రాజు, వైటీఆర్ తదితరులు పాల్గొన్నారు.



వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయం

వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త అమర్‌నాథ్



మాట్లాడుతున్న అమర్‌నాథ్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సోమవారం ఉదయం వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత జెండా ఆవిష్కరణచేసి అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఎన్ని కష్ట నష్టాలు ఎదుర్కొన్న నిరంతరం ప్రజలకోసం పోరాటంచేసే నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటంచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేసినటువంటి మహోన్నత నేత జగన్ అన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేవారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను, సంక్షేమ పథకాలు తిరిగి అమలు జరగాలంటే జగన్ సీఎం కావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రజలకిచ్చిన మాటను నిలుపుకొనేందుకు 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను ఎదిరించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసి 69 అసెంబ్లీ సీట్లను, 8 పార్లమెంటు సీట్లను దక్కించుకొని కోటీ30లక్షల ఓట్లను సాధించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. కల్లబొల్లి మాటలుచెప్పి అధికారంలోకి వచ్చిన టీడీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. వైసీపీ పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త వరదా కళ్యాణి మాట్లాడుతూ గత ఎన్నికల్లో అమలు కానీ హామీలిచ్చి అందలం ఎక్కిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజలకోసం, సంక్షేమంకోసం వైసీపీని జగన్ స్థాపించారని అన్నారు. ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్ ఇస్తామని కేంద్రం ప్రభుత్వం మోసంచేసిందని మొదటి నుంచి వైసీపీ ఆందోళన చేస్తూ వస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ముందు ప్రత్యేక హెూదాకు తలూపి వైసీపీ అవిశ్వాసం ప్రవేశపెడతామని అనేటప్పటికి మరలా ప్రత్యేక హెూదా నినాదంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారని ఆయన మాటలను ఏపీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా పేదలకు అమర్‌నాథ్, కళ్యాణి చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. అలాగే కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు(జానీ)ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, అనకాపల్లి, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు వినకోట రాజాసతీష్, లట్టాల మురళీకృష్ణ, సూరిశెట్టి రమణఅప్పారావు, కుందల రామకృష్ణ, ఏలేటి రత్నకుమారి, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో... 57వ వార్డు కోట నరవలో వైసిపి జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 7వ సంవత్సరాలు పూర్తి చేసుకుని 8వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా అధ్యక్షులు దాడి నూకరాజు సారథ్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనకాపల్లి పరిశీలకులు వరుద కళ్యాణి విచ్చేసి జెండాను ఎగురవేశారు.

మాడుగులలో.. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతూ అలుపెరగని పోరాటం సాగిస్తున్న పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాటలోనే అందరూ కలిసి నడుస్తూ రానున్న రోజులలో పార్టీ విజయం సాధించే దిశగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తాళపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. సోమవారం ఉదయం మాడుగుల బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పెదబాబు, కొట్యాడ భాస్కరరావు, రాజీ శ్రీను, దండి సన్యాసయ్యదొర, గంట్రెటి సుధ, పడాల అప్పలనాయుడు, పి.యర్రయ్య, ఎలమంచిలి అప్పారావు, ద్రాక్షారపు రామచంద్రరావు పాల్గొన్నారు.



రామచంద్ర థియేటర్ జంక్షన్‌లో వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న కళ్యాణి

మునగపాకలో.. వైసీపీ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మునగపాకలోని వైసీపీ కార్యాలయంవద్ద ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎంతో బలోపేతం అయిందన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు, ఎంపీటీసీ మళ్ల నాగసన్యాసిరావు, సర్పంచ్ టెక్కలి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు టెక్కలి కొండలరావు, వైసీపీ నాయకులు యల్లపు వెంకటఅప్పారావు, దాసరి అప్పారావు, సరాలశెట్టి సూర్యనారాయణ, రాజాన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణపై బాధ్యత వహించాలి

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: గ్రీన్ క్లబ్ ప్రతి నెల నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా క్లబ్ కోఆర్డినేటర్ కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ ఆదివారం ఔషధ గుణాలు కలిగిన మొక్కలు పంపిణీ, పక్షులకు తిండి గింజలు, మట్టి పాత్రలు, పర్యవరణ పరిరక్షణపై కరపత్రాలు పంపిణీ చేశారు. మూడువేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. దీనిలో ప్రధానంగా మన ఇంటి పిచ్చుకలను మనమే రక్షించుకోవాలన్నారు. నేడు సమాజంలో పిచ్చుకలు అంతరించుకుపోతున్నాయని, ఇవి అంతరించుకుపోతే రాబోయే విపత్తులను కూడా గుర్తించడం కష్టమని, దీనిలో భాగంగానే పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ఆరోగ్యకరమైన భూమిని భావితరాలకు అందించాలంటే పర్యావరణ పరిరక్షణ అవసరమన్నారు. ఈ నెల 20న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం, మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని, మార్చి 22న ప్రపంచ నీటి పొదుపు దినోత్సవం జరుపుకోవాలన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎల్‌జిటి సన్యాసిరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రచారకర్త ఆడారి కిశోర్ కుమార్‌ను సత్కరించారు. ముందుగా స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఆడారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రకృతిని ఇష్టపడనివారు ఉండరని, దీనిని రోజురోజు అభివృద్ధి చెందే విధంగా పాటుపడేందుకు ప్రతీ భావిపౌరులపై ఉందని, దీనిపై తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిన సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ సత్యనారాయణ, కర్రి జెనర్టీరావు, సర్వశిక్షా అభియాన్ ఏఎంవో మూర్తి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పి.ఉమామహేశ్వరరావు, యల్లపు సూరి అప్పారావు, బీరా వినోద్‌కుమార్ కొడమంచిలి వెంకట శివాజీ, కర్రి హనుమంతురావు, మళ్ల యుగేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కార్మికులందరూ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల ఎస్‌వీడీఎస్ ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహకారంతో గృహ నిర్మాణ కార్మికులకు స్కిల్ డవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీడీఎస్ వ్యవస్థాపకుడు కర్రి జోగినాయుడు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ప్రతీ ఒక్కరికి పింఛన్ స్కీం వర్తించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ శిక్షణ సమయాల్లో నేర్చుకున్న విషయాలను వృత్తిపరంగా ఉపయోగించుకోవాలన్నారు. మంచి అలవాట్లతో మెలగుతూ యోగా ధ్యానం వంటివి చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం యోగా మాస్టారు బుద్దిరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అనిలోమ, విలోమ వంటి ప్రాణాయమాలు, ఆసనాలు వంటివి ప్రతీ రోజు చేయాలన్నారు. గృహ నిర్మాణాల కోసం దుమ్ము, దూళి, సిమెంట్ వంటి పనులలో చేయడం వలన అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ భీశెట్టి సత్యనారాయణ, సెక్రటరీ తాసుబిల్లి నూకరాజు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జోగినాయుడు

నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

మునగపాక, న్యూస్‌లీడర్: పదవ పరీక్షల్లో పాఠశాల నుంచి హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులంతా మంచి మార్కులు సాధించి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయులు డి.కోటేశ్వరరావు కోరారు. మండలంలోని నాగులాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం హాల్ టిక్కెట్లు, స్టడీ మెటీరియల్‌ను పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎస్.సీతారామ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది ఈ పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, ఈ ఏడాదికూడా విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 10/10 సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, షహెన్‌షా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

14 జనసేన ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఈ నెల 14న గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగాగల మైదానంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని జనసేన నాయకుడు శ్రీరామదాసు గోవిందరావు కోరారు. సోమవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్సువద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివస్తున్నారన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాలు ఈ సభా వేదిక ద్వారా ప్రజలనుద్దేశించి పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారన్నారు. కావున అనకాపల్లి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో భర్నికాణ రాము, మళ్ల శ్రీను, దూలం గోపి, కాంద్రేగుల శ్రీను, అప్పికొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

జేఎన్‌యూఆర్ఎం కాలనీవాసులకు తాగునీరు ఇక్కట్లు



ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్న దృశ్యం

పరవాడ, న్యూస్‌లీడర్: పరవాడ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న బసవ తారక రామనగర్ కాలనీలోని గత నాలుగు రోజులుగా మంచినీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తెలుగు యువత అధ్యక్షుడు గొర్లి గోపాలకృష్ణ తమ సొంత నిధులతో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేస్తున్నప్పటికీ కాలనీ వాసులు కష్టాలు తీరలేదు.

ఇప్పటికైనా జేఎన్‌యూఆర్ఎం వాటర్ సిబ్బంది, అధికారులు స్పందించి కాలనీవాసులకు నీరు అందించేలా పైపులైన్లకు మరమ్మతు చేసి నీటి కష్టాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆకట్టుకున్న హాస్యవల్లరి



కేఎస్ఎస్ శర్మను సత్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీ సేవా సంఘం శ్రీమళ్ల జగన్నాథం కళ్యాణమండపంలో లాఫింగ్ క్లబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో ప్రపంచ గిన్నిస్ రికార్డు పొందిన కోరుకొండ రంగారావు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించే విధంగా పలు కామెడీలు స్కిట్లు నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ఓరి డాక్టర్, సఖాయన మహా: స్కిట్లు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రధాన పాత్రదారులను జీవీ త్రినాథ్, పీకే దుర్గా ప్రసాద్, ఎన్ఎస్ఆర్ కృష్ణారావు, కోరుకొండ శేషగిరిరావు, సూర్యారావు నాయుడు, ఎం.రమాదేవిలను ముఖ్య అతిథిగా విచ్చేసిన కేఎస్ఎస్ శర్మ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఆరోగ్యమన్నారు. అలవర్చుకున్న కొద్దీ మరిన్ని కార్యక్రమాలు చూడాలనే విధంగా ఉంటున్నాయన్నారు. అనంతరం కేఎస్ఎస్ శర్మను, యల్లపు నూకరాజులను లాఫింగ్ నూతన కార్యవర్గం సత్కరించింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 8వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎఫ్ఎం బాబాయ్, దాడి త్రినాథస్వామి, బుద్ద శ్రీనివాసరావు, బుద్ద సత్యనారాయణ, మళ్ల సూరిబాబు, ఎంవీజే భువనేశ్వరరావు పాల్గొన్నారు.

తీర్థాలు, పండగలు సాంప్రదాయాలకు చిహ్నాలు



విరాళం అందిస్తున్న ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: గ్రామీణ ప్రాంతాలలో జరిగే తీర్థాలు, పండగలు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. మండలంలో దొర్ల సురవరం గ్రామంలో మోదకొండమ్మ పండగలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. గ్రామంలో హుషారుగా తిరుగుతూ గ్రామ పెద్దలను, యువకులను కలిసి వారితో ప్రసాదరావు మాట్లాడారు. అమ్మవారి పండగలో తనవంతుగా పదివేల రూపాయలు విరాళంగా అందించారు. గ్రామంలో ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జి.దేముడుబాబు, పాల సంఘం కార్యదర్శి మువ్వల రమణబాబు, మువ్వల నానిబాబు, బాలిబోయిన అప్పారావు, దాసరి కొండబాబు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజలు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రంలో స్థానిక శ్రీ భవానీ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం సరస్వతీ పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈనెల 15 నుంచి జరిగే 13 బదులు కాదు 10వ తరగతి పరీక్షలులో మంచి మార్కులు సాధించాలని కోరుకుంటూ పూజలు చేశారు. పాఠశాల కరస్పాండెంటు సంతోష్ దంపతులతో పాటు 10వ తరగతి విద్యార్థులు పూజలు చేశారు. సరస్వతి పూజలతోపాటు హోమం నిరసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13న ప్రత్యేక హోదా సాధన ర్యాలీ



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: 13న ప్రత్యేక హోదా సాధనకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు మండల ఏపీటీసీ ప్రధాన కార్యదర్శి త్రినాథస్వామి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సమైక్య ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీతోపాటు ఉపాధ్యాయ సంఘాల సంయుక్తంగా నిర్వహించినట్లు తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్కు చుట్టూ కోటీ43లక్షల రూపాయల ఉడా నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. పార్కు చుట్టూ రింగురోడ్డుతోపాటు డ్రైనేజీ నిర్మాణపనులు ఉడా నిధులతో చేపడతారని ఎమ్మెల్యే పీలా అన్నారు. త్వరితగతిన ఈ పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉడా ఈఈ రామిరెడ్డి, డిప్యూటీ ఈఈ రాంబాబు, ఏఈ సూర్యరాజు, బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టర్ కేకేవీవీ నారాయణరావు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, ఆడారి జగన్నాథరావు, పొలిమేర నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, తాకాశి ఉమామహేశ్వరావు(బాబు) తదితరులు పాల్గొన్నారు.

పూడికలు తక్షణమే తీయాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: నెహ్రూచౌక్ నుంచి శారదానది వరకుగల రోడ్డుకు ఇరువైపులగల కాలువల్లో పూడికలు తక్షణమే తీయాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ సుభానీని కలిసి సీపీఐ నాయకులు వైఎన్ భద్రం తదితరులు వినతిపత్రం అందజేశారు. అలాగే ఎన్టీఆర్ స్టేడియం నుంచి శారదా వంతెనవరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి 6 నెలలు గడుస్తున్నప్పటికీ లైట్లను వెలిగించకపోవడం అన్యాయమని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో కోరిబిల్లి శంకరరావు, కోన లక్ష్మణ్, కె.శ్రీనివాసరావు, కోడూరి వీరాచారి, ఆడారి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. నూకాంబిక అమ్మవారి ఆలయ కళ్యాణమండపంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి అమ్మవారి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. దర్శనానికి వచ్చే వికలాంగులకు ప్రత్యేక సమయం కేటాయించాలన్నారు. బైపాస్‌వద్దగల తోటాడ జంక్షన్‌లో ఆర్టీసీ బస్సులకు స్టాపేజీ కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. మొబైల్ టాయిలెట్లు, విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ కేకేవీవీ నారాయణరావు, ఆడారి జగన్నాధరావు, తాకాశి ఉమామహేశ్వరరావు, పలకా సత్యనారాయణ, బోడి వెంకటరావు, ఎన్టీఆర్ వైద్యాలయం సూపరింటెండెంట్ ఎం.జగన్మోహనరావు, పట్టణ సీఐ వై.మురళీరావు, ట్రాఫిక్ సీఐ ఎస్.కిరణ్‌కుమార్, ఆర్టీసీ ఏడీఎం అజయ్‌బాబు, ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు నిరసన

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరుతూ స్థానిక ఎస్ఆర్‌వో కార్యాలయం వద్ద ఆమ్ ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్‌ఆద్మీపార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరినాథ్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. పైన పటారం, లోన లొటారం అనే విధంగా అనకాపల్లి పట్టణంలోని పారిశుధ్య పరిస్థితి పైపైన మెరుగులు తప్పితే పూర్తిస్థాయి చర్యలు కనిపించ లేదన్నారు. నాలుగురోడ్ల జంక్షన్ నుంచి శారదా బ్రిడ్జి వరకు గల ప్రాంతం పూర్తిగా అపారిశుధ్యం నెలకొంద న్నారు. దీని కారణంగా ప్రజలు ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పాలకులు అట్టహాసంగా అడంబరంగా ప్రారంభించిన లైట్లు ఒక్క రోజూ కూడా వెలగలేదని తెలిపారు. జీవీఎంసీ వారు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలోని కాలువలు శుభ్రం చేయించి దోమల మందు సరఫరా చేయాలని, లైట్లు వెలిగించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాపూరి రవికుమార్, సీహెచ్ శ్రీనివాసరావు, నూదికొండ మాణిక్యాలరావు, అడ్లటో యిన నారాయణ పాల్గొన్నారు.

13న మునగపాకలో తాళి బలం నాటక ప్రదర్శన

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక సంతబయలుగల విశాలాంధ్ర వేదికపై తాళి బలం అనే నాటకం ప్రదర్శిస్తున్నట్లు ప్రముఖ నటుడు, దర్శకుడు సూరిశెట్టి రాము తెలియజేశారు. ఈ మేరకు దీనికి సంబంధించిన కరపత్రాలను రామాలయంలో విడుదల చేశారు. మునగపాక శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగ సందర్భంగా ఇక్కడ నాటకం ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టెక్కలి రమణబాబు, విల్లూరి జగ్గఅప్పారావు, పీఏసీఎస్ డైరెక్టర్ పెంటకోట స్వామి సత్యనారాయణ, కోరుకొండ గోపి, ఆడారి గోవింద, దాడి అప్పలనాయుడు, బొడ్డేడ ప్రసాద్, టెక్కలి గణేష్, విల్లూరి పద్మారావు, పెంకోట శివగణేష్ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లాకైనా
అల్లూరి నామకరణం చేయాల్సిందే



అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వీరభద్రరావు

కే.డి.పేట, న్యూస్‌లీడర్: వచ్చే అల్లూరి వర్ధంతిలోగా రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లాకైనా అల్లూరి నామకరణం చేసితీరాలని, లేనిచో ఆమరణ నిరాహారదీక్ష చేపడతామని అల్లూరి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాలలో అల్లూరి విగ్రహాన్ని కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి నడయాడిన ప్రాంతాల్లో చాలావరకు విగ్రహాలను ఏర్పాటుచేసామన్నారు. జూనియర్ కళాశాలకు అల్లూరి పెట్టాలన్నారు. త్వరలో కృష్ణాదేవిపేట బస్టాండ్ వద్ద అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమం అనంతరం గంటన్నదొర, మల్లుదొర కుటుంబసభ్యులను సత్కరించారు. అల్లూరి యువజనసంఘం రాష్ట్ర కార్యనిర్వహణాధ్యక్షుడు వి. సుబ్రమణ్యం, కార్యదర్శి రాజాసాగి సత్యనారాయణరాజు, కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రజాక్, దంతులూరి సుబ్బరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెన్నేటి వారి పంచాంగం ఆవిష్కరణ

సింహాచలం, న్యూస్‌లీడర్: శ్రీ వరాహ పుష్కరిణి సత్రం ప్రాంగణంలో తెన్నేటి వారి పంచాంగం దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోదూరి రామచంద్రమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ సింహచలం దేవస్తానం ఆగమ పాఠశాలలో విద్యను అభ్యసించి, ఒక పంచాంగాన్ని రచించడం ఏంతో ఆనందంగా ఉందన్నారు. చిన్నవయసులో పంచాంగాన్ని రచించడం అంత సులభతరం కాదని, ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి తయారుచేయడం అభినందనీయమన్నారు. అనంతరం పంచాంగ కర్త తెన్నేటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ తానూ తన గురువైన మంటకాళిదాసు వద్దకు సైకిల్‌పై వస్తూ సుమారు 20 సంవత్సరాలు వచ్చి విద్య నేర్చుకున్నానని, వారి ఔదార్యం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో దేవస్తానం స్థానాచార్యులు గోపాలాచార్యులు, వెంకటేశ్వర శర్మ, ఆంజనేయశర్మ, పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

టీటీడీ పంచాంగాల విక్రయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎంవీపీ కాలనీలో గల టీటీడీ కల్యాణమండం సుదర్శన కేంద్రంలో 2018-19పంచాంగాలు విక్రయి స్తున్నారు. ఒక్కొక్క పంచాంగం ధర రూ.50గా నిర్ణయించారు. జిల్లాకు 240 పంచాంగాలు వచ్చాయని ఈ పంచాంగాలు కావల్సిన వారు టీటీడీ కల్యాణ మండంలో సంప్రదించవచ్చు

విశాఖపట్నం
మంగళవారం 13-3-2018

వాల్తేర్ రైల్వేస్టేషన్‌లో
ఆటోమేటిక్ శానిటరీ నాప్‌కిన్ మిషీన్



ఆటోమేటిక్ శానిటరీ నాప్‌కిన్ మిషిన్ ప్రారంభిస్తున్న మధులికాసింగ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వాల్తేరు డివిజన్ పరిధిలో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో తొలిసారిగా ఆటోమేటిక్ శానటరీ నాప్‌కిన్ మెషిన్ అందుబాటు లోకి వచ్చింది. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాంపై ఉన్న స్లీపర్ క్లాస్ లేడీస్ వెయిటింగ్ హాల్ వద్ద ఈ మెషిన్ ఏర్పాటు చేసారు. ఈ మెషన్‌ను ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ అర్గనైజేషన్ ప్రెసిడెంట్ మధులికాసింగ్ ప్రారం భించారు. ఇటువంటి సౌకర్యం ఇంతవరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్‌లో ఒక్క భువనేశ్వర్‌లోనే వుందని ఇప్పుడు విశాఖ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటుచేయడం జరిగిందని ఈ సదుపాయాన్ని మహిళా ప్రయాణికులతో పాటు ఉద్యోగినులు, విద్యార్థినులకు ఎంతో ఉపయుక్తంగా వుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం జి.సునీల్‌కుమార్, పలువురు డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో డస్ట్‌బిన్ల పంపిణీ



డస్ట్ బిన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 19వ వార్డు ఫేకర్ లేఅవుట్‌లో తడి చెత్తా, పొడి చెత్తా డస్ట్‌బిన్లను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కాలనీ వాసులకి అంద జేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణ్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, పలువురు జీవీఎంసీ అధికారులు, వార్డు జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

టీడీపీలో చేరిని 100మంది యువకులు



టీడీపీలోకి చేరిన యువకులతో ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ జేఎస్ఎస్‌యూఆర్ కాలనీ, ఫైన్ ఆపిల్ నుంచి 100 మంది యువకులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు, మండవ శివ ప్రసాద్, లంక గోపాల్ తదితరులు పాల్గొన్నారు

మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి



గాజువాక, న్యూస్‌లీడర్ : గాజువాక బీసీ రోడ్డులో గల టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీపూజా ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్‌ప్రెసిడెంట్ కె.శకుంతల మాట్లాడుతూ స్త్రీలు ధైర్యంతో ముందుకు నడిచి ఉన్నత ఆశయాలను సాధించాలన్నారు. కొత్త కొత్త పరిశోధనలు చేయాలని, దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.చంద్రమహా లక్ష్మి కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ప్రతిభా అవార్డులు అందుకున్న విద్యార్థినులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.డీన్ ఎంఎల్ .నరసింహం, డైరెక్టర్ పి.కృష్ణకుమారి, ముఖ్య అతిధిని సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: పిఓ



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న పీఓ శివశంకర్

సీతంపేట,న్యూస్‌లీడర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఏ వ్యాధులు దరిచేరవని ఐటిడిఎ పీఓ యల్.శివశంకర్ కోరారు. సీతంపేట మండలం రెండో విడత పల్స్‌పోలియో కార్యక్రమం పాల్గొన్నారు.ఈ సందరర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడుతూ ఐదేళ్ల పైబడిన పిల్లలకు ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు .ఈయనతో పాటు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో 27 పీహెచ్సీలలో 529బూ తులలో 17 53 గ్రామాలలో 58వేల 612 మంది పిల్లలకు రెండవ విడత వేశారని వివరించారు .ఈ కార్యక్రమంలో కుసిమి పీహెచ్సీ డాక్టర్ గణపతి పాల్గొన్నారు.

41వ వార్డులో ఎన్టీఆర్ గృహప్రవేశం



ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక టీడీపీ నేతలు

ఎన్ఏడి,న్యూస్‌లీడర్ : స్థానిక జీవీఎంసీ 41వ వార్డు ఆశావని పాలెంలో ఎన్టీఆర్ హౌసింగ్ గృహప్రవేశ కార్యక్రమం జరిగింది .ఇటీవలే తెలుగు దేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటువంటి ఎన్టీఆర్ గృహ భాగంగా ఇళ్ళ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి వార్డు టిడిపి నాయకులు పాల్గున్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు టిడిపి నాయకుడు పెంటకోట విజయబాబు మాట్లాడుతూ తొలి దేశం ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి ఇళ్లు అందించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అదే ఆదేశానుసారం పశ్చిమ నియోజక వర్గం శాసన సభ్యుడు పి గణబాబు చొరవతో ఈ ఇళ్ళ నిర్మాణం పూర్తయిందని ఆయనన్నారు నియోజక వర్గంలోనే అధికంగా ఆహ్వాన పాలెంలో ఎన్టీఆర్ గృహ కల్ప పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేపట్టారని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు .

వైసీపీ జెండా ఆవిర్భావ వేడుకలు



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైసీపీ నేతలు

మల్కాపురం, న్యూస్‌లీడర్ పేదల పార్టీ అయిన వైస్సార్ సీపీ 8వ జెండా అవిర్భావదినోత్సవ వేడుకలు 45వ వార్డు ఏ .కె.సి. కాలనీ జంక్షన్ వద్ద సోమవారం వార్డు వైస్సార్ సీపీ అధ్యక్షుడు గుండపు .నాగేశ్వరరావు ఆధ్వర్యం లో కేక్ కటింగ్ చేసి ఘనం గా వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గెద్దల రమణ, వారిది నారాయణరావు .జె.బాబురావు, కేబుల్ రాజు ,సురేష్ ,సూర్యనారాయణ, బాలకృష్ణ ,వైస్సార్ సీనియర్ నాయ కులు ,మహిళ నాయకురాలు పాల్గున్నారు

బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి కృషి

జీఎం పి.రామారావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి సంస్థ ఉద్యోగులంతా కష్టపడి పని చేయాలని జనరల్ మేనేజర్ పి.రామారావు అన్నారు. స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అలిండియా గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్ అండ్ టెలికం ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఉద్యోగి సంస్థ లాభాలబాటకు వచ్చేలా కషి చేయాలన్నారు. ఏటా బిఎస్ఎన్ఎల్ సంస్థ నుండి 5 శాతం మంది పదవీ విరమణ పొందుతున్నరాని, కానీ అంతమంది సిబ్బంది నియామకం జరగడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో సిబ్బందిపై పనిభారం పడుతోందన్నారు. కాబట్టి ఒకరినొకరు నిందించుకోకుండా వచ్చే వినియోగదారులకు సంస్థపై మంచి అభిప్రాయం కలిగేలా నడుచు కోవాన్నారు. ప్రతి చిన్న విషయాన్ని సమస్యగా తీసుకోకుండా బాగా పనిచేసి సంస్థకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. డిమాండ్ లేని వాటికి డబులు ఖర్చుపెట్టి నిధులు దుర్వినియోగం చేయవద్దన్నారు. సమన్వయం చేసుకొని పనిచేస్తే విజయం సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం భాస్కరరావు, డి.వేణుగోపాల్ రావు, కె.శ్రీనివాసరావు, అహ్మద్, సత్యనారాయణ, ఉమామహేంద్ర, రమేష్ నాయుడు, మురళీధర్, శివప్రసాద్, టాటా ప్రసాద్, జగపతి రెడ్డి పాల్గొన్నారు

తెలుగు వెలుగులు విరజిమ్మాలి

రచయిత్రి దినావహి సత్యవతి



రచయిత్రిని సత్కరిస్తున్న సంస్థ సభ్యులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : మాతృభాషతోనే మనుగడ కొనసాగుతుందని, అమ్మభాషను, అమ్మను గౌరవించే సంస్కృతి విలసిల్లాలని మద్రాసుకు చెందిన ప్రముఖ రచయిత్రి దినావహి సత్యవతి అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కానుకుర్తి వారి వీధిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రావీణ్యం సంపాదించడంలో విముఖత ఎవరికీ అక్కర్లేదుగానీ, మాత ృభాషలో పట్టుసాధిస్తే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చునన్నారు. గురజాడ అప్పారావు, దాసో వంటి మహనీయులు నడయాడిన విజయనగరం పవిత్రమైన నేల అని అన్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, ప్రముఖ సైకాలజిస్టు దంపతులు డాక్టర్ సూర్యనారాయణ, హిమబిందులు సత్యవతిని సత్కరించారు. కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, ఎం.అర్.మహిళా కళాశాల తెలుగు విభాగపు అధిపతి సూర్యకాంతి, దూసి రాజేశ్వరరావు, మంజూష పాల్గొన్నారు.

కంచి కామకోటి పీటంలో స్వరూపానందేంద్ర మహాస్వామి



విజయేంద్ర సరస్వతి మహాస్వామితో మాట్లాడుతున్న స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని దర్శించారు. అనంతరం ఇరువురు మహాత్ములు చాలా సేపు ఏకాంత చర్చలు జరిపారు. అంతకముందుగా విశాఖ శంకరాచార్య రాకను తెలుసుకొని కామ కోటి పీఠం తరఫున శ్రీ స్వామివారికి స్వాగతం పలికారు. శ్రీ చరణులు నేరుగా పరమాచార్యులవారి బృందావ నానికి చేరుకుని విశేష అర్చన గావించారు. అనంతరం పరమపదించిన శ్రీ జయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి సమాధిని దర్శించారు. ఈ సందర్భము గా శ్రీ స్వరూపానందేంద్రసరస్వతీ మహాస్వామి వారు మాట్లాడుతూ కంచికామకోటి పీఠం అంటే ఎంతో గౌరవం ఉన్నదని శ్రీ శంకరాచార్యులవారి భాష్యానికి అనుగుణంగా పీఠమును నడుపుతూ పరమాచార్యులను నడిచే దైవంగా భారతదేశం మొత్తం కొనియాడిందని తెలిపారు. శ్రీ జయేంద్రసరస్వతీ మహాస్వామివారు ఆధ్యాత్మిక విషయాలపైనే కాకుండా, సామాజిక దృక్పధంతో వైద్యసేవలు, కంటి ఆసుపత్రులు, వేదపాఠశాలలు, విద్యాలయాలను స్థాపించి ప్రజల శ్రేయస్సుకై పాటుపడ్డారని తెలిపారు. ఆయన తరువాత శ్రీ విజయేంద్రసరస్వతీ మహాస్వామివారితో తమకు ఎంతో మంచి సంబంధాలు ఉన్నాయని, కంచికామకోటి పీఠానికి ఏదైన అవసరమైతే తమ సహకరిస్తామని శ్రీస్వామివారు తెలియజేసారు. ఈ పర్యటనలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరపీఠాధిపతి శ్రీ బాలస్వామి, ధర్మాధికారి శ్రీ కామేశ్వరశర్మ మరియు ఆస్థాన పండితులు శ్రీ కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌లో జీతాల స్కాం?

రూ.21 లక్షలు గోల్‌మాల్
అడిగితే వేధిస్తారని సిబ్బంది భయం

సాలూరు, న్యూస్‌లీడర్ : రూరల్ ప్రాజెక్టు పరిధిలో 153 అంగన్‌వాడీ కేంద్రాలు, 84 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 153 కేంద్రాలోల ఒక్కో వర్కరు, ఆయా చొప్పున పని చేస్తున్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక వర్కర్ మాత్రమే పనిచేస్తుంది. అంగన్‌వాడీ కేంద్రంలోని వర్కర్‌కు నెలకు రూ.7వేలు, హెల్పర్‌కు రూ. 4,500 జీతం అందజేస్తు న్నారు. మినీఅంగన్‌వాడీ వర్కర్‌కు 4500 ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని వర్కర్, హెల్పర్ జీతం కలిపితే నెలకి రూ.11,500 లమవుతుంది. 153 కేంద్రాలకు మొత్తం రూ.17 లక్షల 59, 500 కాగా, 84 మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ. 3లక్షలు 78 వేలు మంజూరవుతుంది. ఈ లెక్కన ఒకనెల జీతం రూ.21 లక్షల 37,500ను ఐసిడిఎస్ అధికారులు కైంకర్యం చేసినట్లు తెలుస్తోంది.

ఎలా జరిగిందంటే?

గతేదాది సెప్టెంబర్ నుంచి అంగన్‌వాడీ సిబ్బంది జీత భత్యాలు నేరుగా ఐసిడిఎస్ కమిషనర్ కార్యాలయం నుంచే వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. అంతకు ముందు మాత్రం రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి, అక్కడ నుంచి పిఒ కార్యాలయానికి మంజూరయ్యేవి. పిఒ కార్యాలయం నుంచి సిబ్బంది ఖాతాల్లోకి జమయ్యాయి. అయితే 2017 సెప్టెంబర్ నుంచి రాష్ట్ర కార్యాలయం నుంచే నేరుగా సిబ్బంది ఖాతాల్లోకి జమవుతున్నాయి. గతేదాది సెప్టెంబర్ నాటికి మూడు నెలలు అంటే మే, జూన్, జూలై నెలల జీతాలు పెండింగులో ఉన్నాయి. ఆ మూడు నెలల్లో జూన్, జూలై నెలల జీతాల్ని మాత్రమే సిబ్బంది ఖాతాల్లో వేసినట్లు తెలిసింది. మే నెల జీతం సిబ్బంది ఖాతాల్లో జమకాలేదని సిబ్బంది అంటున్నారు. విషయం తెలిసినా ఎవరూ నోరెత్తి అడగలేకపోతున్నారు. ఒకవేళ ఎవరైనా అడిగితే అధికారులు వేధిస్తారని భయపడుతున్నారు. స్మార్ట్‌ఫోన్లు కొనుగోలు చేయడానికి ఆ నెల జీతం ఉంచారని కొంతమంది చెబుతుంటే, ట్యాబ్‌లు కొనడానికి ఉంచారని మరికొందరు అంటున్నారు. మే నెల జీతం మర్చి పోవాల్సిందేనని కొంతమంది సూపర్‌వైజర్లు చెప్పారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐసిడిఎస్ అధికారులంతా ఆ నెల జీతాల సొమ్ముని తినేసి ఉంటారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రాజెక్టు పరిధిలోని రామభద్రపురం, సాలూరు మండలాల్లో అధికంగా ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతవర్కర్లు, హెల్పర్లు పని చేస్తున్నారు. ఏనెల జీతం ఎప్పుడు వస్తున్నదో సక్రమంగా ఖాతా పుస్తకాలను అప్‌డేట్ చేసుకోవడం లేదు. ఎటిఎంల ద్వారా డబ్బులను డ్రా చేసుకుంటండడంతో వాస్తవ పరిస్థితి చాలా మందికి తెలియదు. ఖాతా పుస్తకాలను అప్‌డేట్ చేసుకున్న సిబ్బందికి మాత్రం మే నెల జీతం మంజూరు కాలేదని తెలుసు. ఏమైనా ప్రాజెక్టు పరిధిలోని సిబ్బంది ఒకనెల జీతం మాత్రం అధికారులు మింగేసినట్లు వారి బ్యాంకు ఖాతా పుస్తకాలను బట్టి కనిపిస్తోంది. దీనిపై ఐసిడిఎస్ పిఒ కామాక్షిని ఫోన్‌లో సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

నేవీ వార్షిక సమావేశం



వార్షిక సమావేశంలో పాల్గొన్న నేవీ అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తూర్పునావికాదళం స్వర్ణజ్యోతి ఆడి టోరి యంలో భారత నావికాదళం 26వ వార్షిక సాధారణ సమావేశం, గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సునీల్ లంబా ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు. తూర్పు నావికాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ కరంబీర్ సింగ్, కంట్రోలర్ పర్సనల్ సర్వీసెస్ వైస్ అడ్మిరల్ ఆర్.హరి కుమార్(రక్షణ మంత్రిత్వశాఖ ప్రదాన కార్యాలయం) పాల్గొన్నారు. ఈ సమావేశంలో బెంగుళూరు, చెన్నై, చండీఘర్, కోయంబత్తూరు, ఢిల్లీ, గోవా, హైదరాబాద్, జయపూర్, కొచ్చి, కోల్‌కత్తా, లక్నో, ముంబాయి, భువనేశ్వర్, విశాఖపట్నం దాష్టర్లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చలు జరిపారు



ప్రముఖ సితార వాయిద్యకారులు, శ్రీసత్యసాయిబాబా సాంస్కృతిక కళాశాల పూర్వపు విద్యార్థి సీజీ సాయి ప్రకాష్ స్థానిక సత్యసాయి ప్రేమ సాధన మందిరానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన భగవాన్ సత్యసాయిబాబా వారితో తాను పంచుకున్న పలు అనుభవాలను భక్తులకు వివరించారు -

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

సాయిబాబా మందిరం సేవా బాధ్యతలు అప్పగింత

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరానికి చెందిన బురుజుపేట శ్రీషిరిడి సాయిబాబా మందిరం సేవా బాధ్యతలు కోర్టు ఉత్తర్వుల మేరకు శ్రీసాయి కృపా భక్తసేవా సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు కందరప్ప నాగేశ్వరరావుకు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసాయి కృపా భక్తసేవా సమాజం పేరిట గాని, శ్రీషిరిడిసాయి బాబా మందిరం పేరుతో ఎవరు ఎటువంటి చందాలు వసూలు చేయరాదని ఆయన పేర్కొన్నారు.

ఉర్రూతలూగించిన గీతామాధురి

గరివిడి, న్యూస్‌లీడర్ : స్థానిక అవంతీ సెయింటు థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రెండురోజులు పాటు జరిగిన 17వ వార్షికోత్సవంలో భాగంగా టెక్నో -ఫ్లాష్ 2 కె 18 కార్యక్రమం ముగింపు ఉత్సవం ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాస రావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీగాయని గీతామాధురి పాల్గొని తన గేయాలతో విదార్థులను ఉర్రూతలూగించారు.

ప్రత్యేక హాలోదా కోసం 13న పదర్శన

విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని కోరుతూ ఉద్యోగ సంఘాల జెఎసి అధ్వర్యంలో ఈనెల 13న విజయనగరం పట్టణంలో భారీర్యాలీ నిర్వహిస్తున్నట్లు జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌వి రమణమూర్తి, నాయకులు కె. శేషగిరి, డి.ఈశ్వరరావు తెలిపారు. ఎపి ఎన్‌జిఒ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడంతో పాటు విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాల్సి ఉండగా కేంద్రం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయాలు చేయకుండా, 5 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలను ద ృష్టిలోఉంచుకొని ప్రత్యేక హెూదా సాధనకై పోరాడాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా జెఎసి అధ్వర్యాన 13తేదీ సాయంత్రం 5గంటలకు కోట జంక్షన్ నుంచి గంటస్థంభం వరకు జరిగే ప్రదర్శనలో ఉద్యోగులు, పింఛనుదార్లు, కార్మికులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పింఛనుదార్ల సంఘం నాయకులు మీసాల నాయుడు, లక్ష్మణరావు, శ్యామ్, చక్రధరరావు, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నించడమే పతంజలి లక్ష్యం

పతంజలి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బాబ్జీ



పతంజలి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీశెట్టి బాబ్జీ, తదితరులు

విజయనగరం,న్యూస్‌లీడర్: సమాజంలో అన్యాయాన్ని వ్యంగం,వెటకారంతో పాటు ఆవేశభరితంగా కెవిస్పై పతంజలి రచనలు చేసేవారని పతంజలి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ తెలిపారు. ఆదివారం పతంజలి 9వ వర్ధంతి సందర్భంగా నగరంలోని గురజాడ గ్రంధాలయం వద్దవున్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వర్ధంతికి పతంజలి పేరిట స్ఫూర్తి అవార్డులు ప్రధానం చెయ్యడం ఆనందదాయకమన్నారు. పతంజలి ఏనాడూ డబ్బు, పేరుప్రఖ్యాతులకోసం ప్రాకులాడలేదని కేవలం సమాజశ్రేయస్సుకోసమే రచనలు చేసేవారన్నారు. పతంజలి వంటి రచయిత విజయనగరం జిల్లా వాసి కావడం తమ అదృష్టమన్నారు. జర్నలిజం, ఫిక్షన్ ఒకే వరలో ఇమడవని రెండురంగాల్లో అనితర కృషిచేశాడన్నారు.నేటితరం యువతకు పతంజలి రచనలు చాలా అవసరమన్నారు. ఈకార్యక్రమంలో వేదిక ప్రతినిది చలం, ప్రముఖపాత్రికేయులు విఎంకే లక్ష్మణరావు, దంతులూరి వెంకట శివరామకృష్ణరాజు, హృషీకేశం, పద్మనాభం, వేమలి త్రినాద్, కెకెఎల్ స్వామి, విజయకుమార్, ప్రతాప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

110మంది ఉన్న విమానాన్ని కూల్చేయమన్న పుతిన్



మాస్కో :

దాదాపు 110మందితో వెళుతున్న విమానాన్ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కూల్చేయాలని ఆదేశాలు ఇచ్చారు. 2014లో ఆయన ఈ మేరకు ఉన్నతాధికారులకు సూచించినట్లు ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. అయితే, వేల సంఖ్యలో ప్రాణాలు రక్షించేందుకే ఆయన అంతటి తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పుతిన్ పేరిట ఓ డాక్యుమెంటరీని తాజాగా ప్రదర్శించారు. ఇదిప్పుడు సోషల్ మీడియాలో కూడా లభిస్తోంది. రెండుగంటలపాటు సాగే ఈ వీడియోలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూశాయి. 2014 ఫిబ్రవరి 7న సొచ్చిలో ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభం కానున్నాయి. వాటిని చూసేందుకు దాదాపు 40వేల మంది ఔత్సాహికులు వచ్చారు. ఆ కార్యక్రమానికి పుతిన్ కూడా వెళ్లాల్సి ఉంది.


సరిగ్గా ఆ సమయంలోనే పుతిన్‌కు నిఘా అధికారుల నుంచి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఖర్కివ్ నుంచి ఇస్తాంబుల్‌కు ప్రయాణిస్తున్న ఓ టర్కీ విమానాన్ని (టర్కిష్ పీగాసస్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ 737-800) ఉగ్రవాదులు హైజాక్ చేశారని, అందులో ఓ ప్రయాణీకుడికి బాంబు కూడా అమర్చారని, అది ప్రస్తుతం ఒలింపిక్స్ ప్రారంభం కానున్న సొచ్చి వైపు దూసుకొస్తుందని ఆ ఫోన్ కాల్ సమాచారం. దాంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన పుతిన్ వెంటనే తన ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సత్వరమే చేయాల్సిన దానిపై చర్చించారు.

వెంటనే 110 మంది ప్రయాణిస్తున్న ఆ విమానాన్ని కూల్చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 40 వేలమంది ప్రాణాలు కాపాడటం ఎంతో ముఖ్యం అని వారికి చెప్పారు. ఆ తర్వాత ఆయన ఒలింపిక్స్ వద్దకు వెళ్లారు. అయితే, మరికొద్దిసేపటికే ఆయనకు మరో ఫోన్ కాల్ వచ్చింది.. అంతకు ముందు వచ్చింది కేవలం ఫేక్ బెదిరింపు కాల్ అని, ఓ ప్రయాణీకుడు తాగి విమానంలో గొడవ చేశాడని, ప్రస్తుతం ఆ విమానం టర్కీ వైపే వెళుతుందని చెప్పారు. దీంతో పుతిన్ ఊపిరి పీల్చుకున్నారట. ఈ విషయాన్ని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ కూడా ధ్రువీకరించారు.

వాట్సాప్ కబుర్లు...


తమిళనాడు:

సినీ నటులు, ప్రకాష్ రాజ్, విశాల్ లు తమిళనాడు రైతులని ఆదుకొమ్మని, కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీని కలిసారు. వచ్చినవాళ్లు సినిమా నటులా, సామా న్యులా అనేది పక్కనబెడితే, వచ్చి నవారిని కనీసం కూర్చోబెట్టి మాట్లా డటం మర్యాద. జైట్లీ అది పాటిం చలేదు. ప్రకాష్ రాజ్, విశాల్‌లు ఆయన ముందు చేతులు కట్టుకుని నిలబడితే, జైట్లీ ఒక మహారాజులాగా కుర్చీలో కాలుమీద కాలు వేసుకుని కూర్చుని వారు ఇచ్చిన పేపర్లు చూస్తున్నారు. జాతీయస్థాయి ఉత్తమనటుడు అవార్డు అందుకున్న వ్యక్తి, తనకి సంబంధం లేని ఒక సమస్య మీద, ఒక బాధ్యత గల పౌరుడిగా స్పందించి, కేంద్ర మంత్రిని కలిస్తే కనీసం కూర్చోబెట్టి టీ ఇవ్వొద్దా? కనీస గౌరవం ఇవ్వొద్దా? ఒక్క జైట్లీనే కాదు, కేంద్ర మంత్రులు చాలామంది దక్షిణాది వారిని



(మన తెలుగువారిని ఇంకా గోరా౦గా చూస్తారు అని టాక్ పురుగులు చూసినట్లు చూస్తారు. ఈ పద్ధతి మార్చుకోకపోతే బిజెపి నే కాదు, దేశం మొత్తం నష్ట పోతుందని గుర్తిస్తే మంచిది....

న్యూయార్క్‌లో కూలిన హెలికాప్టర్



న్యూయార్క్ :

న్యూయార్క్ సిటీలోని ఈస్ట్ నదిలో హెలికాప్టర్ కూలిపోయి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ విషయాన్ని మేయర్ కార్యాలయ అధికార ప్రతినిధి ఎరిక్ ఫిలిప్స్ సోమవారం ట్విటర్ ద్వారా వెల్లడించారు. ఒక వ్యక్తిని రక్షించినట్లు తెలిపారు. ఈ హెలికాప్టర్‌ను పర్యాటక కంపెనీలు నడుపుతున్నాయి. హెలికాప్టర్ వేగంగా నదిలోకి దూసుకుపోయినట్లు ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియోలో కనిపిస్తోంది. హెలికాప్టర్‌లో ఎందరున్నారనేది ఇంకా వివరాలు తెలియలేదన్నారు.

అమరావతిలో ఇల్లు ఎందుకంటే..: పవన్



ఇ ఆన్న

సోమవారం ఉదయం గుంటూరు జిల్లా కాజాలో తన నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్, కొత్త ఇల్లు కట్టుకోవాలని భావించిన కారణాన్ని మీడియాకు తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో కీలక సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించిన ఆయన, ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రాంతంలో ఇంటి నిర్మాణాన్ని తలపెట్టానని అన్నారు. అమరావతికి దగ్గరగా ఉండాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని చెప్పిన పవన్ కల్యాణ్, ఏవైనా తప్పులు జరిగినప్పుడు వెంటనే తన దృష్టికి తీసుకురావాలంటే రాష్ట్ర ప్రజల మధ్య ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తాను ప్రజల్లోకి వెళ్లాలన్నా, ప్రజలు తన వద్దకు రావాలన్నా ఇక్కడ ఉంటేనే సులభమవుతుందని చెప్పారు. ఈ నెల 14 తరువాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు. తన అభిప్రాయాలను ఎన్నడూ దాచుకోబోనని, సమస్యలు ఎదురైతే పారిపోయే మనస్తత్వం తనది కాదని అన్నారు. జనసేన ఆవిర్భావ మహాసభ నాడు తన మనసులోని మాటలను చెబుతానని పవన్ వ్యాఖ్యానించారు.

కదం తొక్కిన రైతులు

50 వేల మంది రైతులు నడుస్తూ ముంబై చేరుకున్న వేళ...

ఫడ్నవీస్ సర్కారులో ఆందోళన!



ముంబై:


సుమారు 50 వేల మంది రైతులు, తమ కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తూ, పాదయాత్రగా ముంబై చేరుకోవడంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో పడింది ఫడ్నవీస్ సర్కారు. అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో పంట రుణాల మాఫీ ప్రధాన డిమాండ్‌గా, గిట్టుబాటు ధర కల్పించాలని, పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఎరువులు, పురుగుమందులను సబ్సిడీకి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ, వేలాది మంది రైతులు నేడు విధానసభ ముట్టడికి నగరం చేరుకున్నారు. ఇప్పటికే ముంబై మహా నగరాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకుని భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ వైపు దారితీసే మార్గాల్లో ట్రాఫిక్‌ను నిలుపుదల చేశారు. రైతుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తామని ఫడ్నవీస్ ప్రకటించారు. రైతుల ఆందోళనకు మహారాష్ట్ర విపక్షాలు, శివసేన తదితర పార్టీలు మద్దతు ప్రకటించడంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది.

ఇకపై మరింత స్పష్టంగా కనిపించే శ్రీ వెంకటేశ్వరుడు

గర్భగుడిలో దీపాల కాంతి పెంపు

తిరుపతి :

ఎంతో వ్యయ ప్రయాసలతో తిరుమల చేరుకుని, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి, రెప్పపాటు కాలం పాటు వెంకటేశ్వరుని చూసి బయటకు వచ్చే భక్తులకు ఇప్పుడు మరింత స్పష్టంగా ప్రకాశవంతంగా స్వామివారు కనిపించనున్నారు. గర్భగుడిలోని నేతి దీపాల వెలుగుల కాంతిని పెంచాలని టీటీడీ నిర్ణయించింది. వీటిల్లోని ఒత్తుల పరిమాణాన్ని పెంచి, ఉదయం సుప్రభాతసేవ సమయంలో ఆపై మధ్యాహ్నం 11 గంటలకు, సాయంత్రం 6.30 గంటలకు మరింత నెయ్యిని నింపించడం ద్వారా, స్వామిని మరింత స్పష్టం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆగమ శాస్త్రాల ప్రకారం, గర్భగుడిలో విద్యుత్ దీపాలను వెలిగించరాదన్న సంగతి తెలిసిందే. అందువల్లే అనాదిగా నేతి దీపాల వెలుగులోనే స్వామిని భక్తులు



దర్శించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఇద్దరు ఏకాంగులు దీపకాంతిని తగ్గకుండా చూస్తుంటారు. వేలాడదీసిన రెండు దీపకుండీలతో పాటు కిందివైపు మరో రెండు కుండీల్లో వెలిగే దీపాల కాంతి నడుమే స్వామిని దర్శించుకోవాలి. వీటి వెలుగులను పెంచడంతో జయవిజయుల విగ్రహాల వద్ద నుంచి కూడా స్వామి స్పష్టంగా కనిపిస్తున్నారని భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నేరుగా సింగపూర్‌కు విమాన సర్వీసులు

సింగపూర్:

సింగపూర్ విమానయాన సంస్థకు చెందిన సిల్క్ ఎయిర్ గన్నవరం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టింది. సిల్క్‌ఎయిర్ భారత ఉపాధ్యక్షుడి ఆధ్వర్యంలోని బృందం విమానాశ్రయాన్ని తాజాగా సందర్శించింది. అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సింగపూర్ నుంచి ఇక్కడికి నేరుగా విమాన సర్వీసులను నడిపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించడానికే ఈ బృందం విచ్చేసింది. అంతర్జాతీయ టెర్మినల్ భవనంలో ఉన్న ఏర్పాట్లు, రన్‌వే సహా అన్నింటినీ పరిశీలించారు. విమానాశ్రయంలో ఉన్న ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేసి వెళ్లారు. విజయవాడ నుంచి ముంబయికి ప్రస్తుతం నడుస్తున్న ఎయిరిండియా సర్వీసును దుబాయ్ వరకూ పొడిగించనున్నట్టు కేంద్ర విమానయానశాఖ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా సిల్క్‌ఎయిర్ కూడా సానుకూలంగా స్పందించడం శుభపరిణామం. విజయవాడ నుంచి నేరుగా దుబాయ్, సింగపూర్ దేశాలకు విమాన సర్వీసులను తొలుత ప్రారంభించాలని స్థానిక పారిశ్రామిక, వాణిజ్య సంఘాలు చాలాకాలంగా కోరుతున్నాయి. ఆ రెండు దేశాలకు వెళ్లిపోతే ప్రపంచంలో ఎక్కడికైనా తేలికగా చేరుకునేందుకు విమాన కనెక్టివిటీ ఉంటుంది. అందుకే తొలుత కనీసం వారంలో రెండు మూడు రోజులైనా దుబాయ్, సింగపూర్‌లకు సర్వీసులను నడపాలని ఇక్కడి వాళ్లు కోరుతున్నారు. మార్చి 15 తర్వాత అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు తాము సిద్ధంగా ఉంటామంటూ విమానాశ్రయం అధికారులు ఎయిరిండియాకు కొద్దిరోజుల కిందట లేఖను సైతం సమర్పించారు. విదేశీ సర్వీసును ప్రారంభించాలంటే కనీసం 45 రోజుల ముందు నుంచి టిక్కెట్లను విక్రయించేందుకు షెడ్యూల్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది.

జగన్ బీజేపీ పొత్తుపై మాట్లాడాలి: ప్రత్తిపాటి



గుంటూరు : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు ధైర్యం ఉంటే భారతీయ జనతా పార్టీతో పొత్తు ఉండబోదని చెప్పాలని ఏపీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. సోమవారం గుంటూరు జిల్లా చిలకలూరిపేట మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీతో పొత్తుపై జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు. బీజేపీతో లాలూచీ పడిన జగన్, ఇప్పటికే లోపాయకారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా వంటి ప్రజా సెంటిమెంట్ తో ముడిపడిన అంశాన్ని రాజకీయం చేస్తోందని, అందుకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రత్తిపాటి హెచ్చరించారు.

75వేల మంది విద్యార్థులు ఆత్మహత్య

చదువు ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తాజా రిపోర్టులు సైతం హెచ్చరిస్తున్నాయి. తాజాగా విడుదలైన ఓ రిపోర్టులో 2007 నుంచి 2016 మధ్యకాలంలో దేశంలో దాదాపు 75వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వెల్లడైంది. 2016లోనే దాదాపు 9,474 మంది విద్యార్థులను తమ ప్రాణాలను తీసుకున్నారని, అంటే రోజుకు 26 మంది చనిపోయినట్టు హోం వ్యవహారాల సహాయమంత్రి హెచ్‌జీ అహిర్ చెప్పారు.

విద్యార్థుల ఆత్మహత్యలు దేశంలో 52 శాతం మేర పెరిగాయని, 2007లో రోజుకు 17 మంది తమ ప్రాణాలను హరింప చేసుకుంటే, 2016కి వచ్చేసరికి రోజుకు 26 మంది చనిపోయినట్టు తెలిసింది. 2016లో 1,350 మంది విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా.. దాని తర్వాత పశ్చిమబెంగాల్, తమిళనాడులు ఉన్నాయని రిపోర్టు పేర్కొంది. పరీక్షల్లో ఫెయిల్ కావడం వల్లనే 2016లో 2,413 మంది విద్యార్థులు చనిపోయారని రిపోర్టులో వెల్లడైంది. ఇదే కారణంతో



2007 నుంచి 2016 మధ్య కాలంలో 23వేల మంది విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకున్నట్టు తెలిసింది. యువత ఎక్కువగా ఆత్మహత్య చేసుకుంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటిగా ఉందని లాన్సెట్ రిపోర్టు 2012లోనే హెచ్చరించింది. వీరిలో 15 నుంచి 29 వయసు కలవారు ఎక్కువగా చనిపోతున్నట్టు తెలిపింది.

ముగ్గురు తీవ్రవాదులు హతం

జమ్మూ కాశ్మీర్:

జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు తీవ్రవాదులు మృతి చెందారు. అనంత్‌నాగ్ జిల్లా హకురా ప్రాంతంలో తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ప్రారంభించగా, ఆదివారం రాత్రి అందిన సమాచారంతో గాలించగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని సైనికాధికారి ఒకరు చెప్పారు. మృతి చెందిన తీవ్రవాదులను శ్రీనగర్‌కు చెందిన ఈసా ఫజ్లీ, అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన సయ్యద్ ఒవైస్, సాబిర్ అహ్మద్‌లుగా గుర్తించారు. సంఘటన స్థలంలో ఏకే47 రైఫిళ్లు, పిస్టోళ్లు, చేతి బాంబులు స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన ముగ్గురిలో, సౌర పోలీస్ గార్డ్ పోస్టుపై ఇటీవల దాడి చేసి ఒక కానిస్టేబుల్‌ను చంపిన వారిలో ఒకరు ఉన్నారని పోలీసులు తెలిపారు.

ఎన్ఆర్ఐలకు ఈడీ నోటీసులు



ముంబై :

ఎన్ఆర్ఐలకు చెందిన బ్యాంకు అకౌంట్లు, విదేశీ చెల్లింపులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టి సారించింది. గత మూడు నెలల్లో 50 మంది ఎన్ఆర్ఐలకు ఈడీ నోటీసులు పంపింది. ఈ నోటీసుల్లో వారికి మనీ ఎక్కడి నుంచి వచ్చాయి? రెమిటెన్స్ మూలం ఏమిటి? వంటి ప్రశ్నలు సంధిస్తూ.. తమ ముందుకు వచ్చి వీటికి వివరణ ఇవ్వాలని ఎన్ఆర్ఐలను ఈడీ అధికారులు ఆదేశించారు. నోటీసులు అందిన వారిలో చాలామంది చాలా ఏళ్ల క్రితం విదేశాల్లో స్థిరపడిన వారే ఉన్నారు. వారు ప్రాపర్టీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్టాక్స్, ఇతర ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టారు. ఈ పెట్టుబడులను ఎప్పటికప్పుడూ విక్రయిస్తూ.. ఆ నగదును విదేశాల్లో తమ బ్యాంకు అకౌంట్లకు బదలాయించుకున్నారు. కానీ అన్ని నగదు ట్రాన్స్‌ఫర్లు చట్టబద్ధంగా జరుగలేదని అధికారులు చెప్పారు. చాలా కేసుల్లో నగదు ఎక్కడి నుంచి వచ్చిందో తెలియలేదని, కొన్ని లావాదేవీలు అనుమానపూరితంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనుమతి ఇచ్చిన మొత్తం కంటే ఎక్కువగా రెమిట్ అయిందని తెలిపారు.

ఈ లావాదేవీలపై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ నుంచి అలర్ట్‌లు పొందామని అధికారులు చెప్పారు. భారత్‌లో ఫండ్స్‌ను నిర్వహించడానికి ఎన్ఆర్ఐలు మూడు నుంచి నాలుగు రకాల అకౌంట్లను కలిగి ఉంటున్నారని, దీనిలో నాన్-రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్ఆర్ఓ) సేవింగ్స్ అకౌంట్ కూడా ఒకటిని పేర్కొన్నారు. ఇది ఒక్క రూపాయికి చెందిందని, వడ్డీలు, స్టాక్ గెయిన్స్, డివిడెంట్లు, ప్రాపర్టీ సేల్స్ వంటి వాటి నుంచి ఆదాయాలు పొందుతుందని చెప్పారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక ఎన్ఆర్ఐ అకౌంట్ ద్వారా గరిష్టంగా 10 లక్షల డాలర్లను విదేశీలకు రెమిట్ చేయొచ్చని తెలిపారు. అదీ కూడా అకౌంట్ హోల్డర్ లేదా ఛార్టెడ్ అకౌంటెంట్ సంతకంతోనే సాధ్యమవుతుందని ఈడీ అధికారులు చెప్పారు. ఎన్ఆర్ఈ(నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ రూపాయి అకౌంట్) ద్వారా కూడా నగదును పంపించుకోవచ్చు. కానీ కొంతమంది వ్యక్తులు ఎన్ఆర్ఓ అకౌంట్ల నుంచి ఎన్ఆర్ఈ అకౌంట్లకు నగదును పంపించుకుంటు న్నారని, వీరి కూడా ప్రశ్నలు ఎదుర్కోబోతున్నట్టు ఓ సీనియర్ ఛార్టెడ్ అకౌంటెంట్ చెప్పారు. మోసపూరిత లావాదేవీ లేదా సెక్యూరిటీ డాక్యుమెంట్ల నుంచి నగదు ఎన్ఆర్ఓ అకౌంట్‌లోకి వస్తే, దాన్ని నిబంధనలు ఉల్లంఘనగా భావిస్తామని చెప్పారు. ఇలా పలు లావాదేవీలను ఈడీ అధికారులు గుర్తించారు.

జరిగితే అద్భుతం జరుగుతుంది

కిమ్‌తో భేటీపై ట్రంప్

వాషింగ్టన్ :



నిన్న మొన్నటి వరకు అణ్వాయుధాలతో సర్వనాశనం చేస్తామని హెచ్చరికలు జారీ చేసుకున్న అమెరికా, ఉత్తరకొరియాలు చర్చలకు సముఖత వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ రెండు దేశాధినేతల మధ్య చర్చలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాలో రిపబ్లికన్ పార్టీ నేత రిక్ సాకోన్ నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ జొంగ్ ఉన్ తో జరిగే సమావేశంలో ఎలాంటి ఒప్పందం జరగకపోవచ్చు. లేదా ప్రపంచం మొత్తానికి మేలు జరిగే నిర్ణయం తీసుకోవచ్చు అని పేర్కొన్నారు. కిమ్ తో చర్చల్లో ఇది జరగొచ్చని ముందుగా ఫలితాన్ని ఊహించలేమని ఆయన అన్నారు. అయితే ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్నివ్వని పక్షంలో తాను వెంటనే బయట్కెరి వచ్చేస్తానని ఆయన అన్నారు. గత నవంబర్ నుంచి ఉత్తరకొరియా ఎలాంటి అణ్వాయుధ పరీక్షలు నిర్వహించడం లేదని, ఇకపై కూడా వారు ఆ పరీక్షలు నిర్వహించరని ఆశిస్తున్నానని ట్రంప్ తెలిపారు. కాగా, ఆ దేశంపై ఆంక్షలు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

వైసీపీ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జగన్

110వ రోజు పాదయాత్ర



ప్రకాశం :


వైసిపి అధినేత జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 110వ రోజుకు చేరుకుంది. సోమవారం ఉదయం ఈపురుపాలెం శివారు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ జెండా ఆవిష్కరించారు. ఈ పాదయాత్ర బేతపూడి, వెదుళ్లపల్లి, వడ్డేపాలెం, మహాత్మాజీపురం మీదగా బాపట్ల వరకూ కొనసాగనుంది. అనంతరం బాపట్ల బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు.

ఎన్టీఆర్ ఘాట్ వద్ద కారు బీభత్సం

హైదరాబాద్:

నగరంలోని ట్యాంక్‌బండ్ సమీపంలో గల ఎన్టీఆర్ ఘాట్ ఎదుట సోమవారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి ఎన్టీఆర్ ఘాట్ ముందు డివైడర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. కారు పూర్తిగా ధ్వంసమైంది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. కారులో ఉన్న వారిని హుటాహుటిన బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న సైఫాబాద్ పోలీసులు.. కారును ట్రాఫిక్ వాహనంతో వేరేచోటికి తరలించారు.

పెండింగ్ కేసుల్లో అగ్రస్థానం యూపీ




న్యూఢిల్లీ :

దేశవ్యాప్తంగా 1,700 మందికి పైగా సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలపై 3,045 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్రం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ 248 మంది ఎంపీ, ఎమ్మెల్యేలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. తర్వాతి స్థానాల్లో తమిళనాడు(178), బీహార్ (144), పశ్చిమ బెంగాల్(139) ఉన్నాయి. ఏపీ, తెలంగాణ, కేరళలతో పాటు మరో మూడు రాష్ట్రాల్లో వందకు పైగా ఎంపీలు, ఎమ్మెల్యేల చొప్పున క్రిమినల్ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారని కేంద్రం సుప్రీంకు తెలిపింది. 2014 నుంచి 2017 మధ్య కాలంలో చాలా వరకు కేసులు నమోదైనట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను ఏడాదిలోపు పూర్తి చేయాలని 2014లో సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ ప్రస్తుత వివరాలను బట్టి సుప్రీం ఆదేశాలు సరిగా అమలు కావడం లేదన్న విషయం స్పష్టమవుతోంది.

బెంగళూరులో రూ.300 కోట్ల ఘరానా మోసం..

బాధితుల్లో రాహుల్ ద్రవిడ్.. పలువురు సినీ నటులు!



బెంగళూరు :

సినీ ప్రముఖులు, క్రీడాకారులు, రాజకీయ నాయకుల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు సేకరించి ఆపై నిలువునా ముంచేసిందో కంపెనీ. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ ఘటన వెలుగుచూసింది. విక్రమ్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీ నగరంలోని యశ్వంతపుర, బనశంకరి ప్రాంతాల్లో పలువురు ప్రముఖుల నుంచి దాదాపు రూ.300 కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో సంస్థ ఎండీ రాఘవేంద్ర శ్రీనాథ్ (39), సూత్ర సురేశ్ (41), నరసింహమూర్తి (44), ప్రహ్లాద్ (47)లను అరెస్ట్ చేసినట్టు దక్షిణ మండలం డీసీపీ శరణప్ప తెలిపారు.

స్పోర్ట్స్ మాజీ రిపోర్టర్ అయిన సూత్ర సురేశ్ కంపెనీ ఎండీ అయిన రాఘవేంద్రతో కలిసి క్రీడాకారులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకుల ద్వారా స్టాక్ కమోడిటీస్ పేరుతో సంస్థలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించారు. ఒక్కొక్కరు రూ.8 నుంచి రూ.10 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్టు సమాచారం. బాధితుల్లో టీమిండియా మాజీ క్రికెటర్, అండర్-19 కోచ్ రాహుల్ ద్రవిడ్, బ్యాడ్మింటన్ మాజీ ఆటగాడు ప్రకాశ్ పదుకొనెతోపాటు పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. గత అక్టోబరు నుంచి లాభాలు పంచకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది.

తమిళనాడులో పెను విషాదం..

ఎనిమిది మంది దుర్మరణం

తమిళనాడు:

తమిళనాడులోని తేని జిల్లా కురంగణి ప్రాంతానికి పర్వతారోహణకు వెళ్లిన వారిలో అయిదుగురు విద్యార్థినులు, మరో ముగ్గురు విద్యార్థులు మొత్తం 8 మంది మృతి చెందారు. 18 గాయపడ్డారు. పర్వతావరోహణ శిక్షణ సమయంలో ఆకస్మిక కార్చిచ్చుతో ఈ దుర్ఘటన ఆదివారం తమిళనాడులో జరిగిన విషయం విదితమే. 25 మంది విద్యార్థినులు మున్నార్ ప్రాంతంలోని సూర్యనెల్లి నుంచి పర్వతారోహణ శిక్షణ కోసం వెళ్లి, వారు కొండెక్కే సమయంలో అడవిలో కార్చిచ్చు రేగింది. మంది విద్యార్థినులను హెలికాప్టర్లతో రక్షించామని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ట్విట్టర్‌లో తెలిపారు. గాయపడ్డవారికి ఆసుపత్రికి చేర్చారు. కార్చిచ్చును అదుపు చేసే ప్రయత్నాలూ కొనసాగుతున్నాయి. చెన్నైకి చెందిన ఓ ట్రెక్కింగ్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం పశ్చిమ కనుమల్లోని బోధికి చేరుకుంది. శుక్రవారం ట్రెక్కింగ్ ప్రారంభం కాగా శనివారం కేరళవైపు అడవుల్లోకి చేరుకున్నారు. ఆదివారం కురంగణి నుంచి ట్రెక్కింగ్ ప్రారంభించారు. ఆదివారం సాయంత్రానికి వారు తిరిగి బోధి చేరుకుని చెన్నైకి తిరుగు ప్రయాణం కావాల్సి ఉండగా అంతలోనే ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.



ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరంలో ఎంవీపీ కాలనీ దరి విద్యాలయ పబ్లిక్ స్కూల్లో సోమవారం సైన్స్‌ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థులు వారివారి నైపుణాన్ని ప్రదర్శించారు. చిన్నారులు తయారు చేసిన ఆకృతులు సైన్స్‌ఫెయిర్‌లో ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లల్లో వున్న సృజనాత్మకతను వెలికితీసే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పౌరాణిక పద్యనాటకాలకు
జనం బ్రహ్మరథం

రక్తికట్టిన శ్రీ కృష్ణ రాయభారం, గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర ప్రదర్శనలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పౌరాణిక పద్యనాటకాలకు జనం బ్రహ్మరథం పట్టారు. శ్రీ కృష్ణ రాయభారం, గయోపాఖ్యానం, సత్య హరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకాలు ఆద్యంతం ప్రేక్షకాదరణకు నోచుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి వరకూ ఈ ప్రదర్శనలు జరిగాయి. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా అప్పల నాయుడు సారధ్యంలో జరిగింది. 'విశాఖ ఉషారాణి'గా బాక్సింగ్ క్రీడలో అండర్ 16 విభాగంలో వరుసగా మూడేళ్లపాటు జాతీయ ఛాంపియన్‌గా హ్యాట్రిక్ సాధించి దేదీప్యమానంగా వెలుగొంది, అకాల మరణం చెందిన యువ క్రీడాకారిణి (వంకాయల మారుతీ ప్రసాద్ కుమార్తె) స్మృతిపథంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు ప్రకటించారు. పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలో హేమాహేమీలను తెలుగు నేల నలు చెరగుల నుంచి ఎంపిక చేసి ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడుగంటల నుంచి గంట నిడివిలో శ్రీ కృష్ణ రాయభార పౌరాణిక పద్యనాటక ప్రదర్శనతో ఈ వేడుక ప్రారంభమైంది. ఇందులో జొన్నపల్లి అప్పారావు, శ్రీపాద కుమార శర్మ, ఎ. తాతారావు పాత్రల్లో లీనమై నటించి ప్రేక్షకుల్ని మెప్పించారు. ఆ తర్వాత మరో గంటపాటు 'గయోపాఖ్యానం' ప్రదర్శన జనరంజకంగా జరిగింది. పద్య సంవాదాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ ప్రదర్శనలో శ్రీ కృష్ణుడిగా జాన్ జనార్థన్ మాస్టర్, అర్జునుడిగా ఆర్.ఎ. నాయడు పాత్రపోషణం చేశారు. 'సత్యహరిశ్చంద్రో' పౌరాణిక పద్యనాటకం పూర్తి నిడివి ప్రదర్శన ప్రపంచ రగంస్థల దినోత్సవానికి తలమానికంగా నిలిచింది. ఒక మహారాజు ఎన్ని ఆపదలు ఎదురైనా సత్య నిష్ఠ వీడక తన వ్యక్తిత్వాన్ని కాపాడుకొనే మానవీయ విలువలతో కూడిన ఈ ప్రదర్శన నేటి తరాన్ని బాగా ఆకట్టుకుంది. ముసలి నాయుడు, కోన లక్ష్మణరావు, మాతంగి, కలకంటి, కె. లక్ష్మయ్య, రెడ్డి టి. దాలి నాయుడు నటించారు. కళాపోషకులు కామిరెడ్డి దేముడు నాయుడు దంపతులను ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు (పీజీవీఆర్‌నాయుడు), ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, సీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ, విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ సూరపనేని విజయ్ కుమార్, పద్మనాభం మాజీ మండలాధ్యక్షులు దంతులూరి గోపాల రాజు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జీవీఎంసీ జోన్-2 కమిషనర్ పల్లి నల్లనయ్య, మాతా రికార్డింగ్ స్టూడియోస్ అధినేత పల్లి నాగభూషణం, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఐ. చిట్టిబాబు, కురిటి సత్యం నాయుడు, యడ్ల గోపాల రావు, ఉత్తరాంధ్ర పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షులు బడే శ్రీరాములు నాయుడు, కోశాధికారి మొట్ట దామోదరం, మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు, అల్లాడ వెంకట్రావు, ఎం. జగదీష్ తదితరులు హాజరయ్యారు.

వైజాగ్.. నాకు తల్లితో సమానం

'విజయనిర్మల' తరపున జీవన సాఫల్య పురస్కారం స్వీకరించిన 'మా' ప్రధాన కార్యదర్శి 'నరేష్'



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైజాగ్ నాకు తల్లిలాంటిదని మూవీ ఆర్టిస్ట్స్ అసోసి యేషన్ (మా) ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్ అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లోకెక్కిన సీనియర్ నటి, నిర్మాత, దర్శకురాలు విజయ నిర్మలకు వి-టీం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక సందర్భంగా ఆదివారం సాయంత్రం గురజాడ కళాక్షేత్రంలో ప్రతిష్ఠాత్మక 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ తన స్పందన తెలియజేస్తూ ప్రతి మనిషీ జీవితంలో రెండుసార్లు పుడతాడు. అమ్మ కడుపులోంచి ఒకసారి, ఎక్కడైతే వృత్తి ప్రారంభమైందో అక్కడ మళ్లీ పుడతాడు ఆ విధంగా వైజాగ్ నాకు తల్లితో సమానం అని నరేష్ వివరించారు. తన గురువు జంధ్యాల దర్శకత్వంలో సినీ కెరీర్ 'నాలుగు స్థంభాలాట'తో ప్రారంభమైంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమ చెన్నై నుంచి తరలినప్పుడు తాను విశాఖలో స్థిరపడాలని నిర్ణ యించుకున్నానని అయితే చలనచిత్ర ప్రముఖుల ప్రోద్బలంతో హైదరాబాద్‌లో ఉండాల్సి వస్తోందన్నారు. ఇప్పటికీ తన మనసు వైజాగ్‌లోనే ఉందన్నారు. కొత్త రాష్ట్రంలో మొలకెత్తుకున్న ఆశలు మహిళా దినోత్సవ సందర్భంగా అమ్మకు ఈ పురస్కారం లభించడం తనకెంతో ఆనందం కలిగించింద న్నారు. '200 చిత్రాల్లో కథానా యికగా విభిన్న పాత్రలో నటించి, 46 చిత్రాల దర్శకురాలిగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించిన తన తల్లి కూడా మంచి రైతే అన్నారు. ఇటు కుటుంబాన్ని నడిపిస్తూ, సూపర్‌స్టార్ వెనక నిలబడి అమ్మ ఎప్పటికీ గ్రేట్ అనిపించుకున్నారన్నారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజ కుమారి, దక్షిణాది సూపర్‌స్టార్ శరత్ కుమార్, దర్శకురాలు బి. జయ, ఆంధ్రప్రదేశ్ పర్యాట కాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పి.ఎస్. నాయుడు, టాలీవుడ్ నిర్మాత బి.ఎ. రాజు, గంటా నారాయణమ్మ ట్రస్ట్ (జీఎన్ఎం ట్రస్ట్) ఛైర్‌పర్సన్ గంటా శారద, సురక్ష హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రఘు తదితరులు పాలొన్నారు. సందర్భానికి సరితూగేలా 'యుగే యుగే నా ధర్మము..' అనే పల్లవితో సాగిన గీతం మహిళల మనోభావాలను ఆవిష్కరించింది. నృత్య ప్రదర్శనల మధ్యలో క్విజ్, దివ్యాంగులు/ ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన వారి సాంస్కృతిక ప్రదర్శనలు వెరసి కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందించి ఆబాలగోపాలాన్నీ కట్టిపడేశారుమధ్యమధ్యలో వి-టీం 'అంతర్జా తీయ మహిళా దినోత్సవం-2018' పురస్కారాలు ఒక్కోటీ అందజేశారు. అతి పిన్న వయస్కురాలైన సంఘసేవ కురాలిగా నాలుగేళ్ల కలశ మేడపురెడ్డి అందరి దృష్టినీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. వీరూ మామ పర్యవేక్షణలో శ్రీమతి సౌత్ ఇండియా టైటిల్ విజేత గాయిత్రి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.





బనరాస్ హిందూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మార్చి 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు క్రిటి కేర్ - 2018 జాతీయ సదస్సు వారణాసిలో జరిగింది. ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు మనిషి అంతిమ ఘడియల్లో ప్రాణాలు కాపాడడానికి చేయవల్సిన అధునాతన చికిత్స పద్ధతులపై చర్చించారు. ప్రారంభ ప్లీనరీ సదస్సుకు అధ్యక్షుల వహించిన పద్మశ్రీ డా.కూటికుప్పల సూర్యారావు అధ్యక్షాసనంలో దేశంలో యాంటిబయోటిక్స్ వాడకంపై క్రిటికేర్ సదస్సు తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించాలని వైద్యులు విచ్చల విడిగా వాడుతున్న కొన్ని ప్రాణాంతక యాంటి బయోటిక్స్ నియంత్రణ పై దృష్టి సారించాలని లేని పక్షంలో దేశంలో ఏ మందుకు లొంగని మొండి జబ్బులు విజృంభంచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సదస్సులో డా॥టోబియస్ (జపాన్) డా॥ చెంగ్ కొరియా నుండి వివిధ వైద్య అంశాలపై ప్రసంగించారు.

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

మెగా ఎక్స్ఛేంజ్ మేళా ప్రారంభం

- వాహన ట్రాన్స్‌ఫర్‌ను తప్పనిసరి
- మేళాప్రారంభోత్సవంలో డీటీసీ, ఏసీపీలు





డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: వాహనాన్ని అమ్మిన, కొనుగోలు చేసిన తక్షణమే ఓనర్ ట్రాన్స్‌ఫర్ తప్పనిసరిగా చేయించుకోవాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటేశర్లు తెలిపారు. పాతజైల్ రోడ్డు ఒమెన్స్ కళాశాల ఎదురుగా పద్మపూజిత ఫైనాన్స్ సంస్థలు సంయుక్తంగా టూ వీలర్ వాహన మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిటీసీతో పాటు ట్రాఫిక్ ఏసీపీ కింజరపు ప్రభాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా కూడా ట్రాన్స్‌ఫర్ చేసుకుని వీలు కల్పించిందని అందరూ తప్పనిసరిగా వాహన ట్రాన్‌ఫర్స్, రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవాలన్నారు. నాలుగురోజులు పాటు నిర్వహించిన ఈ మేళా విజయవంతం కావాలని కోరారు. మేళా నిర్వాహకులు కృష్ణంరాజు మాట్లాడుతూ విశాఖలో ప్రారంభమైన తమ ప్రయాణం కోస్తాఆంధ్రా వరకు వ్యాప్తించి వినియోగదారులుకు విస్తృత సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. గత 15ఎళ్ళ నుండి అన్ని రకాల టూ, ఫోర్ వీలర్స్‌పై ఫైనాన్స్ సదుపాయం కల్పిస్తూ ఆదరణ పొందామన్నారు. ఈ మేళాలో అన్ని కంపెనీలకు సంబంధించిన టూ వీలర్ వాహనాలను ఒకే వేదికపై వుంచామని, అలాగే స్పాట్ ఫైనాన్స్, రూ.1000లు క్యాష్ బ్యాక్ ఆఫర్ అందిస్తున్నామని చెప్పారు. పాత వాహనాలు కొనుగోలు చేసిన వారికి స్క్రాచ్‌కార్డు, బంపర్ డ్రా కూపన్ గిఫ్ట్ ఇవ్వబడుతుందని అన్నారు. ప్రతి గంటాకు డ్రా గిఫ్ట్, మేళా నాలగు రోజుల్లో వాహనాలు కొనుగోలు చేసినవారికి డ్రా తీసి మెగా బంపర్ ప్రైజ్ వరుసుగా రూ. 30,000, 20,000, 10,000 మూడు నగదు బహుమతులు వుంటాయన్నారు. అలాగే ఉచితంగా పొలూష్యన్ చెకింగ్ చేస్తున్నామని చెప్పారు. మేళాలో పద్మపూజిత ఆటో ఫైనాన్స్, విశాఖ ఆటో ఫైనాన్స్, సిరి ఆటో ఫైనాన్స్, పవన్ సాయి ఆటో ఫైనాన్స్ పాల్గొన్నాయని, గాజువాకలో కూడా ఈమేళా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి గోపి, నిర్వాహకులు బసవరామ్, సిహెచ్ సాయిబాబు, ఆలపాటి శ్రీనువాసు, డి. వేణు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ట్రయిథ్లాన్ పోటీలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తొలుత ఎంతో ఉత్సాహంతో ఉరకలేత్తిన క్రీడాకారులంతా పోటీల ముగింపు దశకు చేరుకునే సమయానికి ఉద్వేగానికి లోన య్యారు. పతకమే లక్ష్యంగా ఈత కొడుతు వెనువెంటనే జివ్వున, సైకిల్ తొక్కుతూ తరువాత పరుగు పందెంతో లంఘించి అభి మానులను ఉత్సా హపరిచారు. వెరసి పోటీల్లో పలు వురు క్రీడా కారులు పతకాలు కొల్ల గొట్టారు. ఆద్యంతం హుషారె త్తించిన జాతీయస్థాయి సీనియర్ ట్రయి థ్లాన్ పోటీలు ఆదివారం బీచ్ రోడ్డులో ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్సు వద్ద ముగి శాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, పురుషులు తుదికంటూ పోరా డుతూ కఠోర క్రీడలో సత్తా చాటారు. పోటీల అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వీడీ సీఏ ఉపాధ్యక్షుడు డిఎస్ వర్మ, 'ద' ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టిఎస్ఆర్ ప్రసాద్‌లు ముఖ్య అతి థిలుగా పాల్గొని పతకాలు అందజేశారు. వీడీసీఏ ఉపాధ్య క్షుడు డిఎస్ వర్మ మాట్లాడుతూ ఈ టోర్నీలో క్రీడాకారులు చూపిన ప్రతిభ అమోఘమని కొని యాడారు. వారంతా భవిష్యత్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని కోరారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**